మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 176 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

మంగళవారం 27 ఆగస్టు 2024

ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక

విలేఖరులు కావలెను
ప్రజా మంటలు జాతీయ దినపత్రికలో నిర్భయంగా వార్తలు, విశ్లేషణలు రాయగల యువకులు విలేఖరులు చిత్తశుద్ధితో పనిచేయగల వారు, మీ పూర్వ అనుభవంతో సంప్రదించండి. వివరాలకు కింది ఫోన్ నం లను సంప్రదించండి.
9989326427, 8103194733.

# మీ లక్ష్యం సివిల్స్ ఎంపికే కావాలి

## తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల పాత్ర కీలకం

- నిరుద్యోగాన్ని నిర్మూలిస్తాం - త్వరలోనే మరో 35వేల ఉద్యోగాల భర్తీ - నిరుద్యోగులకు అండగా నిలుస్తాం - త్వరలోనే యూనివర్సిటీల్లో వీసీల నియామకం - తెలంగాణ అభివృద్ధే మా లక్ష్యం : సీఎం రేవంత్‌రెడ్డి - సివిల్స్ అభ్యర్థులకు రూ.లక్ష సాయం కింద చెక్కుల పంపిణీ - మెయిన్స్‌లో విజయం సాధించిన వారికి రూ.లక్ష అందిస్తామని హామీ

వార్తా 2లో..





## మళ్లీ ఉక్రెయిన్, రష్యాల నిప్పుల వర్షం

- సాయం చేయాలని కోరిన జెలెన్‌స్కీ

హైదరాబాద్, (ప్రజా మంటలు): రష్యా, ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరిగాయి. సోమ వారం ఉదయం నుంచి మాస్కో దళాలు మిగతా 2లో..

## జమ్మూకశ్మీర్ ఎన్నికలు..

- భాజపా 'తొలి జాబితా' విడుదల చర్చనీయాంశం
- రెండు సార్లు విడుదల చేసిన బీజేపీ

4లో..



## కోల్‌కతా వైద్యురాలి హత్యాచారం

## నిందితుడి పాలీగ్రాఫ్ పరీక్షలో భిన్న కథనాలు

- తాను వెళ్లేవరకు మరణించిన స్థితిలో డాక్టర్
- నిందితుడు సంజయ్‌రాయ్ వెల్లడించినట్లు సమాచారం



కోల్‌కతా (ప్రజా మంటలు): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కి ఇటీవల పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా ప్రస్తుతం అతడు కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ జైల్లో ఉండగా అక్కడే ఈ లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు. ఇందులో నిందితుడు ఏం చెప్పారన్న వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. అయితే, పాలీగ్రాఫ్ మిగతా 2లో..

## కాశ్మీర్ స్టార్ కాంపెయినర్ ప్రధాని మోడీ

మొత్తం 40మందితో ప్రచార సారథుల జాబితా



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే 15 మంది అభ్యర్థుల తొలి జాబితాను సోమవారంనాడు విడుదల చేసిన బీజేపీ తొలి విడత ప్రచారంలో పాల్గొనే 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాను కూడా విడుదల చేసింది. ఆ ప్రకారం జమ్మూకశ్మీర్ లీడ్ క్యాంపెయిర్‌గా ప్రధాన మంత్రి మిగతా 2లో..

## పొలిట్రిక్స్

హైడ్రాతో హై డ్రామా
కూల్చివేత ప్రధానం,
అనుమతిచ్చి బురదలో
అధికారుల వైనం !

నిదానమే ప్రధానం
సూక్తికింక సుక్కెదురే,
ఈ వేగం ఎందాకో
జజ్జనకరి జనారే !

- న్యాలకంటి నారాయణ
9346200066

## సీఎం రేవంత్ పులి మీద స్వారీ చేస్తున్నారు

- సీపీఐ నేత నారాయణ



హైదరాబాద్, (ప్రజా మంటలు): హైదరాబాద్‌లో చెరువులు, నాలాలు కబ్జా చేయడం వల్ల వర్షపు నీరు ఎటు వెళ్లాలో అర్థం కావడం లేదని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో నారాయణ మాట్లాడారు.అందుకే అరగంటపాటు వర్షం కురిస్తే నగరం ముంపునకు గురయ్యే పరిస్థితి వస్తోంది. హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చుతున్నారు. వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలి. సీఎం రేవంత్‌రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారు. ఆయన పులి మీద నుంచి దిగొద్దు.. దిగితే మింగేసే ప్రమాదం ఉంది. మిగతా 2లో..

## మోతె చెరువు కబ్జాకు యత్నం

- అడ్డుకున్న మత్స్యకారులు



జగిత్యాల ఆగస్టు 26 (ప్రజా మంటలు) : గత రెండు రోజుల నుండి ఎఫ్ టి ఎల్ పరిధిలో జేసీబీ తో మట్టి పోసి కబ్జా చేస్తున్న కొందరు నాయకులుజగిత్యాల పట్టణానికి అనుకోని ఉండే మోతె పెద్ద చెరువు చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలోని కొందరు కబ్జాదారులు మట్టి పోసి కబ్జాలు చేస్తున్నారు.ప్రభుత్వం చెరువులను రక్షించాలని చెప్తున్న అధికార దాహంతో కొందరు నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నారు.మోతే చెరువు కబ్జా చేయడం తో మత్స్యకారులు రోడ్ పడే పరిస్థితి ఉందని ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు మోతే చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలోని సుమారు 20 ఎకరాల వరకు భూములను కబ్జా చేసి ఇల్లు నిర్మించారని దీంతో చెరువు విస్తీర్ణం తగ్గిపోయిందని వాపోయారు.అధికారులు స్పందించి ఎఫ్ టి ఎల్ పరిధి గుర్తించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారుహైడ్రా తరహాలో జిల్లాలో కూడా ఏర్పాటు చేసి చెరువులను రక్షించాలని కోరారు.

## హైదరాబాద్ ఐఐటి విద్యార్థుల అద్భుత ప్రతిభ

- డ్రైవర్‌లెస్ కారును రూపొందించిన విద్యార్థులు
- ప్రశంసించిన మంత్రి శ్రీధర్ బాబు



సంగారెడ్డి (ప్రజా మంటలు):హైదరాబాద్ ఐఐటి విద్యార్థుల ప్రతిభ అద్భుతమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వారు ఏదైనా అద్భుతం చేయగల సమర్థులని అన్నారు. ఇతర దేశాల పరిశోధనలకు వారేమీ తీసి మిగతా 2లో..

## ప్రజా నాడి




## ఎన్నాళ్లో వేచిన ఈ రోజు నిజంగా వచ్చేనా ?



### కల్వకుంట్ల కవిత అభిమానుల ఎదిరు చూపులకు ముగింపు లాభనచ్చేనా ?

### హరీష్,కేటీఆర్ ల చాణక్యం ఫలించేనా ?

హైదరాబాద్ ఆగస్ట్ 26 (ప్రజా మంటలు ప్రత్యేక ప్రతినిధి) : డిల్లీ లిక్కర్ కేసులో నిందితురాలిగా జైల్లో ఉంటున్న భారతీయ రాష్ట్ర సమితి నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు అన్నీ కలిసివస్తే మంగళవారం రోజున బెయిల్ వస్తుందని ఆమె అభియాయణులు ఎదిరిచూస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే తనను అరెస్ట్ చేశారని, ఆరోగ్య కారణాల దృష్ట్యా కూడా బెయిల్ ఇవ్వాలని ఆమె తరపున న్యాయవాదులు కోరుతున్నారు. ఏదే కేసులో గతంలో మనీష్ సిసోడియా కు 17 నెలల తరువాత బెయిల్ మంజూరీ అయింది. అలాగే కవితకు కూడా బెయిల్ వస్తుందని ఆశిస్తున్నారు. అందుకే ఆమె సోదరుడు, భారతీయ రాష్ట్ర సమితి నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు తో పాటు మరో 25 మంది శాసన సభ్యులను, ఎమ్మెల్సీలను, ఇతర నాయకులను వెంటపెట్టుకొని డిల్లీ వెళ్ళినట్లు తెలుస్తుంది. ఇంత వరకు ఇంత పెద్ద మొత్తంలో భారాస నాయకులు కవితను చూడడానికి డిల్లీ వెళ్ళిన రోజులు లేవు. న్యాయవాదులతో సంప్రదించిన కేటీఆర్ పూర్తి నమ్మకంతో, పూర్తి పరివారంతో డిల్లీ వెళ్లి చెల్లి కవితకు భరోసా కల్పించడమే కాకుండా, పార్టీ అంతా ఆమెతో ఉన్నట్లు, జరుగుతున్న పరిణామాలతో పార్టీ నాయకత్వమే కాకుండా, కింది స్థాయి కార్యకర్తలు కూడా ఆమె పట్ల సానుభూతితో ఉన్నట్లు చెప్పడానికే అందరూ కలిసి డిల్లీ వెళ్ళినట్లు తెలుస్తుంది. అన్నీ అనుకూలమై, ఆమెకు బెయిల్ లభిస్తే కూడా, ఘనంగా ఆమెకు స్వాగతం పలికినట్లు ఉంటుందని, పార్టీ ఇంకా ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని, నిలబడగలదని జాతీయ స్థాయిలో తెలపడానికే పార్టీ నాయకులందరూ డిల్లీ వెళ్ళినట్లు చెప్పుకొంటున్నారు.

మొదటి పేజీ తరువాయి

# తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల పాత్ర కీలకం




హైదరాబాద్, (ప్రజా మంటలు):
నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డదే నిరుద్యోగుల సమస్యపై అని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే రాష్ట్ర సాధన సాధ్యమైందని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 90 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశా మని, మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నామని ఆయన ప్రకటించారు. సరైన సమయం లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రూప్-1, 2, 3 కావచ్చు..ఇతర ఉద్యోగాలు కావచ్చు.. ఖాళీలను బర్తీ చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఇక విద్యార్థులు, కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు తాము నియామకాలు చేపడితే వాయిదా వేయాలని అంటున్నారని విపక్ష బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. వాళ్ల ఉద్యోగాలు పోయాకే నిరుద్యో గులు గుర్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూశారని మండిపడ్డారు. 90 రోజుల్లో 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని ప్రస్తావించారు. దుక్కల్లాగా ఉన్న బావ, బామర్దులు నిరుద్యోగ యువత కోసం అమరణ నిరాహారదీక్ష చేయాలని రేవంత్ విమర్శిం చారు. మా ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తోంది. పదేళ్లలో అధికారం కోసం పని చేసి ఇవాళ వాళ్లు రాజకీయ నిరుద్యోగులు గా మిగిలిపోయారు. మా కోసం మేము పని చేయము. మా కర్తవ్యం తెలంగాణ సమాజం కోసం కష్టపడి చేయడం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సెక్రెటరీయేట్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈ సాయాన్ని అందజేశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రూ.1 లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ సాయంతో ఈపథకం కింద సాయం అందించారు. గత ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటో పదేళ్లు కళ్లారా చూశామని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వెంట్లు కావాలని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థికసాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సచివాలయంలోకి ఎవరూ రాకుండా గతంలో పోలీసు పహారా ఉండేదని, గత ప్రభుత్వం నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. నైపుణ్యాలు లేకపోవడంతోనే నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందని అన్నారు. యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తామని, యంగ్ ఇండియా వర్సిటీలో ఏటా 20వేల మందికి శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వచ్చే విద్యాసంవత్సరంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ సిద్ధమవుతాయని అన్నారు. అయితే గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. త్వరలో అన్ని వర్సిటీలకు నూతన వీసీలను నియమిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, కొందరు ఉద్దేశపూర్వకంగానే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని, రాజకీయ లబ్ది కోసమే నిరుద్యోగులను వాడుకుంటున్నారని అన్నారు. ఉద్యోగ అర్హత పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని, నిరుద్యోగులు చెప్పింది వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తమ ప్రాధాన్యత రైతులు, విద్యార్థులేనని రేవంత్ పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. 'చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళు ఏర్పాటు చేస్తాం.అని రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ నిధులు సమకూరుస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపి రఘురామిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం తదితరులు పాల్గొన్నారు.

**సివిల్స్ మెయిన్స్ అభ్యర్థులకు లక్ష సాయం**

సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద రూ.1 లక్ష ఇస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. అందులో భాగంగా సోమవారం నాడు హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో సివిల్స్ ప్రిలిమ్స్ క్వాల్గి÷ అయిన వారికి చెక్కులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ మెయిన్స్ కు అర్హత సాధించిన తెలంగాణ అభ్యర్థులకు రూ.1 లక్ష రూపాయల చెక్కుల్ని అందజేశారు. మొత్తం 135 మంది సివిల్స్ అభ్యర్థులకు సీఎం రేవంత్ చెక్కులు అందజేశారు. ఇందులో 113 మంది పురుష అభ్యర్థులు కాగా, 22 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే.. జనరల్ 21 అభ్యర్థులు, ఓబీసీలు 62 మంది, ఎస్సీలు 19, ఎస్టీలు 33 మంది అభ్యర్థులు సివిల్స్ మెయిన్స్ కు అర్హత సాధించారు. వారికి రాజీవ్ గాంధీ అభయహస్తం పథకం కింద కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఎంపీ రఘురాం రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, సింగరేణి సీఎండీ బలరాం, ఇతర అధికారులు హాజరయ్యారు. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 14 మంది అభ్యర్థులకు, వరంగల్ అర్బన్ నుంచి 12 మందికి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి 11 మంది, నల్గొండ నుంచి 10 మంది, ఖమ్మంలో 9, కరీంనగర్ నుంచి 8 మంది సివిల్స్ ప్రిలిమ్స్ క్వాల్గి÷ అయ్యారు. కుమురం భీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మెదక్, నారాయణపేట, వికారాబాద్, వనపర్తి జిల్లాల నుంచి ఒక్కొక్కరు సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. చాలా జిల్లాల్లో జనరల్ అభ్యర్థులు ఒక్కరు కూడా మెయిన్స్ కు క్వాల్గి÷ కాలేదు. సగం జిల్లాల్లో జనరల్ అభ్యర్థులు ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్ కు అర్హత సాధించలేకపోయారు.

# మళ్లీ ఉక్రెయిన్, రష్యాల నిప్పుల వర్షం

## - సాయం చేయాలని కోరిన జెలెన్‌స్కీ

భారీ ఎత్తున క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతోంది.రాజధాని కీవ్ సహా ఉక్రెయిన్ వ్యాప్తంగా భీకర పేలుళ్లు సంభవించాయి. ఈ మేరకు అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఓ వీడియో సందేశంలో వెల్లడించారు. ఈ దాడుల్లో ప్రాణనష్టం కూడా సంభవించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ ఉదయం నుంచి దాదాపు 100కు పైగా క్షిపణులు, దాదాపు 100 డ్రోన్లతో రష్యా దాడి చేస్తోంది. కీలకమైన పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని విరుచుకుపడుతోంది. ఖర్కీవ్ నుంచి కీవ్ వరకు ఒడెస్సా నుంచి పశ్చిమ ప్రాంతాల వరకు ప్రతి ప్రదేశంలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ప్రాణ నష్టం కూడా జరిగింది. విద్యుత్ ప్లాంట్లపై దాడులు చేయడంతో చాలా చోట్ల కరెంట్ సరఫరా నిలిచిపోయింది. మా బలగాలు అవసరమైన చర్యలు చేపట్టాయి'' అని జెలెన్‌స్కీ ఆ వీడియోలో తెలిపారు. ఈ సందర్భంగా రష్యాపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉత్తరకొరియా నుంచి బాలిస్టిక్ క్షిపణులతో పాటు అనేక ఆయుధాలను మాస్కో ప్రయోగిస్తోందని దుయ్యబట్టారు. ఈ యుద్ధాన్ని ముగించడానికి బలమైన పరిష్కారాలు కావాలని అన్నారు. అమెరికా, యూకే, ఫ్రాన్స్ సహా ఇతర మిత్రపక్షాలు తమకు సాయం చేయాలని అభ్యర్థించారు. "మా పొరుగున ఉన్న ఐరోపా దేశాలు.. మా ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థతో కలిసి పనిచేస్తే మేం ఎన్నో ప్రాణాలను కాపాడగలం. ఇదే ఐకమత్యం మధ్యప్రాచ్యంలో పనిచేస్తున్నప్పుడు.. ఐరోపాలో కూడా తప్పకుండా పనిచేస్తుంది. ప్రాణం విలువ ఎక్కడైనా ఒకటే కదా.." అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఇటీవల ఇజ్రాయెల్‌పై దాడికి పాల్పడిన ఇరాన్ క్షిపణులను అమెరికా కూల్చేసిన విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు.ఈ ఉదయం నుంచి కీవ్ సహా పలు ప్రాంతాల్లో భారీ స్థాయిలో పేలుడు శబ్దాలు వినిపించాయి. దీంతో ఉక్రెయిన్ వ్యాప్తంగా సైరన్లు నిరంతరం మోగుతూనే ఉన్నాయి. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు, ఈ తెల్లవారుజామున రష్యాలోని సరటోవ్ ప్రాంతంలో ఉక్రెయిన్ డ్రోన్ దాడి జరిపింది. దీన్ని మాస్కో ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ కూల్చేయగా.. ఆ శకలాలు ఓ బహుళ అంతస్తుల భవనంపై పడ్డాయి. దీంతో పలువురు గాయపడ్డారు. నిన్న అర్ధరాత్రి నుంచి దాదాపు 9 డ్రోన్లను కూల్చేసినట్లు రష్యా రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి.

### కోల్‌కతా వైద్యురాలి హత్యాచారం

# నిందితుడి పాలీగ్రాఫ్ పరీక్షలో భిన్న కథనాలు

పరీక్షలో నిందితుడు అసత్యం, పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాను వెళ్లేసరికే వైద్యురాలు చనిపోయిందని అతడు చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9న ఈ దారుణం వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజే సివిక్ వాలంటీర్ అయిన సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ కోర్టు ఆదేశాలతో నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్ష సమయంలో సంజయ్ అనాలోచితంగా, ఆత్రుతగా ఉన్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అధికారులు అడిగిన ప్రశ్నలకు అవాస్తవాలు, సరిపోలని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. దర్యాప్తు బృందం ఆధారాలు చూపించినప్పుడు.. ఆ సమయంలో తాను అక్కడ లేనని నిందితుడు చెప్పాడట. అంతేగాక, తాను సెమినార్ హాల్‌కు వెళ్లేసరికి వైద్యురాలు అప్పటికే చనిపోయి ఉందని, భయంతో తాను అక్కడి నుంచి పారిపోయానని సంజయ్ చెప్పినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. మరోవైపు, నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించే సమయంలో అతడి తరఫు డిఫెన్స్ లాయర్ లేకపోవడం చర్చనీయాంశమైంది. దీనిపై న్యాయవాది స్పందిస్తూ.. పరీక్ష ఎక్కడ నిర్వహిస్తామన్నది అధికారులు తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, ఇది మానవహక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని ఆరోపించారు. కాగా.. వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడింది తానేనంటూ అంతకు ముందు కోల్‌కతా పోలీసుల ఎదుట నిందితుడు నేరం అంగీకరించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి చెందిన వైద్యబృందం నిందితుడి మానసిక తీరును విశ్లేషించింది. ఘటన సమయంలో ప్రతీ నిమిషం చోటుచేసుకున్న విషయాలను నిందితుడు గుక్కతిప్పకుండా మొత్తం ఎపిసోడ్‌ను వివరించాడని, అతడిలో పశ్చాత్తాపమే లేనట్లు కన్పించిందని కేసు దర్యాప్తులో పాల్గొన్న ఓ సీబీఐ అధికారి చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే, ఆ తర్వాత అతడిని కోర్టులో హాజరుపర్చగా.. సంచలన ఆరోపణలు చేశాడు. తానే తప్పు చేయలేదని, కావాలనే తనను ఇందులో ఇరికించారని న్యాయస్థానంలో కన్నీళ్లు పెట్టుకున్నాడు.

## కాశ్మీర్ స్టార్ కాంపెయినర్ ప్రధాని మోడీ

నరేంద్ర మోదీ ఉంటారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, జేపీ నడ్డా తదితరులు సైతం ఎన్నికల ప్రచారంలో కీలకంగా ఉంటారు. కాగా, స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పేర్లను కూడా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరామ్ ఠాకూర్ తొలిదశ ప్రచారంలో పాల్గొంటారు. బీజేపీ మాజీ ప్రధాన కార్య దర్శి, ఇటీవలే జమ్మూకశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన రామ్ మాధవ్, జమ్మూకశ్మీర్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి తరుణ్ చుగ్, జమ్మూకశ్మీర్ బీజేపీ చీఫ్ రవీందర్ రైనా, ఎంపీ జుగల్ కిషోర్ శర్మ, రాజ్యసభ సభ్యుడు గులాం అలీ ఖతన, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) అశోక్ కౌల్, జమ్మూకశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు సోఫి యూసుఫ్ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. 90 మంది సభ్యుల జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి మూడు విడతలుగా సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది. అక్టోబర్ 4న ఫలితాలు వెలువడతాయి. 2019లో 370వ అధికరణ రద్దు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా రాష్ట్రాన్ని విభజించిన తరువాత జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవే కావడం విశేషం.

## సీఎం రేవంత్ పులి మీద స్వారీ చేస్తున్నారు

చెరువుల్లో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేస్తున్నాయి. ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులు కబ్జా చేసి కార్యాలయాలు నడుపుతున్నాయి. ఈ అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి"అని నారాయణ డిమాండ్ చేశారు.భాజపాయేతర రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని దేశంలో ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీస్తున్నారని విమర్శించారు. అదానీకి సెబీ దాసోహమైందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో ఆరోగ్య ఎమర్జెన్సీ ప్రకటించాలి

## - కేటీఆర్ డిమాండ్ - రాష్ట్రంలో డెంగీ మరణాలపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం



హైదరాబాద్, (ప్రజా మంటలు):
రాష్ట్రంలో డెంగి మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డెంగి మరణాలు లేవని ప్రభుత్వం చెబుతుంది. కానీ వార్తా పత్రికల్లో మాత్రం ఒక్కరోజులో ఐదు మంది డెంగీతో చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. డెంగీతో మరో ముగ్గురు చనిపోయినట్లు ఇవాళ కూడా వార్తా పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ డేటాను ఎవరు దాచిపెడుతున్నారు..? ఎందుకు దాచిపెడుతున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులు లేవు.. చాలా హాస్పిటల్స్‌లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు ఉండి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని సీరియస్‌గా పరిగణించి, రాష్ట్రంలో హెల్త్ ఎమ్జర్గ÷న్సీ ప్రకటించాలని సీఎస్ శాంతికుమారికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.కాగా రైతు రుణమాఫీ అంశంలో బీఆర్ఎస్ నేతల ఆరోపణలు ఆగడం లేదు. పూర్తి రుణ మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్తున్నారు. కానీ రుణమాఫీ ఓ బోగస్ అంటూ ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇప్పటికే ఈ పథకంపై అనేక విమర్శలు చేశారు. ఇంకా రైతులకు పూర్తిగా మాఫీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల ఖాతాల్లో నగదు వేసినట్లు గొప్పలు చెప్పుకుంటుందని మండిపడు తున్నారు. తాజాగా రుణమాఫీ అంశంపై కేటీఆర్ మరోసారి స్పందించారు. రుణమాఫీ అయిన రైతులకన్నా కంటతడి పెట్టిన కుటుంబాలే ఎక్కువంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. అన్నివిధాలా అర్హత ఉన్నా ఎందుకు మాఫీ కాలేదో చెప్పేవారు లేరంటూ ఆయన ఆగ్రహించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ' కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు పంట సీజన్లు గడిచినా రైతుభరోసా ఇంకా షురూ చెయ్యలేదు. జూన్‌లో వేయాల్సిన రైతు భరోసా ఆగస్టు దాటుతున్నా లబ్దిదారుల ఖాతాల్లో వెయ్యలేదు. కౌలు రైతులకు ఇస్తానన్న రూ.15వేలు ఇంకా ఇవ్వలేదు. వ్యవసాయ కూలీలకు రూ.12వేల హామీ ఇంకా అమలే చెయ్యలేదు. కాంగ్రెస్ అంటేనే మొండి చెయ్యి చూపించే పార్టీ అని మరోసారి తేలిపోయిందని అన్నారు.

### హైదరాబాద్ ఐఐటి విద్యార్థుల

# అద్భుత ప్రతిభ

పోరని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతుంది. డ్రైవర్ లెస్ కార్లు అగ్రరాజ్యం అమెరికాలో ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. మిగతా దేశాల్లో క్రమంగా అందుబాటులోకి రానున్నాయి. కంది ఐఐటీ క్యాంపస్‌లో విద్యార్థులు డ్రైవర్ లెస్ కారును రూపొందించారు. ఆ కారులో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రయాణించారు. కారులో ప్రయాణం మధురానుభూతి కలిగించిందని వివరించారు. 'ఐఐటీ విద్యార్థులు రూపొందించిన డ్రైవర్ లెస్ కారు అద్భుతంగా ఉంది. సిలికాన్ వ్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి, నేను డ్రైవర్ లెస్ వెహికిల్‌లో ప్రయాణించాం. ఆ ప్రయాణం కంటే ఈ రోజు చేసిన జర్నీ అద్భుతమైన అనుభూతి కలిగించింది. తెలంగాణ రాష్ట్రంలో ఐఐటీ హైదరాబాద్ రూపొందించిన ఈ టెక్నాలజీ దేశానికి గర్వకారణంగా నిలుస్తోంది. ప్రయోగ దశలో ఉన్న టెక్నాలజీ త్వరలో ఆచరణలోకి రావాలని కోరుకుంటున్నా. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను అన్ని రంగాల్లో రావాలని అభిలషిస్తున్నా అని' మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. అమెరికాలో ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పర్యటించారు. రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకొచ్చేందుకు పర్యటన సాగింది. సిలికాన్ వ్యాలీలో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు డ్రైవర్ లెస్ కారులో జర్నీ చేశారు. ఆ వీడియోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టాయి. ఆ తర్వాత ఈ రోజు కంది వర్సిటీలో డ్రైవర్ లెస్ కారులో మంత్రి శ్రీధర్ బాబు ప్రయాణించారు. మన విద్యార్థులు రూపొందించిన కారు అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇక్కడ అద్భుత అనుభూతికి లోనయ్యానని వివరించారు.

# ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

### గతంలో ఇచ్చిన హామీ మేరకు సాగాలి

### సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



హైదరాబాద్, (ప్రజా మంటలు):
ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను ఉచితంగా అమలు చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఉచితమని చెప్పి.. ఇప్పుడు ఫీజులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. అధికారులకు లక్ష్యాలు విధిస్తూ ప్రజలను వేధిస్తున్నారని విమర్శించారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలయ్యేలా చూసే బాధ్యత భారాస తీసుకుంటుందన్నారు. ఎన్నికలకు ముందు అన్ని ఫ్రీ అన్నారు.. ఇప్పుడేమో ప్రతిదానికి ఫీజులు వసూలు చేస్తున్నారంటూ హరీశ్‌రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఎల్ఆర్ఎస్(భూముల క్రమబద్ధీకరణ) పథకాన్ని పూర్తి ఉచితంగా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. ఒకవైపు రుణమాఫీ కాక, రైతు బంధు రాక రైతన్నలు ఆవేదన చెందుతుంటే, మరోవైపు విషజ్వరాలతో సామాన్య ప్రజలు ఆసుపత్రుల పాలై, ఖర్చులు భరించలేక అల్లాడుతున్నారు. ఇలాంటి ప్రధానమైన సమస్యలను పరిష్కరించి ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన మీ ప్రభుత్వం, ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేయాలని కలెక్టర్ స్థాయి నుంచి పంచాయతీ సెక్రెటరీ వరకు ఉన్న యంత్రాంగం మీద తీవ్ర ఒత్తిడి చేస్తున్నది. పంచాయతీ సెక్రెటరీలు, బిల్ కలెక్టర్లు రోజుకు మూడు నాలుగు సార్లు ఫోన్లు చేస్తూ ప్రజలను వేధిస్తున్నారు. ఫీజులు చెల్లించకుంటే లేఅవుట్లు రద్దు చేస్తామంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారు. డిమాండ్ నోటీసులు ఇస్తూ టా÷-గ్గ÷ట్లు పెట్టి మరీ మొత్తం 15వేల కోట్లు వసూళ్లు చేయాలని ఆదేశాలివ్వడమంటే ప్రజల రక్తమాంసాలను పీల్చడమే. మీ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

## కేంద్ర వక్ఫ్ చట్టసవరణ బిల్లును వ్యతిరేకించిన టీజీ వక్ఫ్‌బోర్డు

హైదరాబాద్ (ప్రజా మంటలు): కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు వ్యతిరేకించింది. రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది.కేంద్రం తీసుకొచ్చిన ప్రతిపాదిత బిల్లు వక్ఫ్ సంస్థలను దెబ్బతీసేలా ఉందని బోర్డు అభిప్రాయపడింది. అందుకే వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించింది. బిల్లు తిరస్కరణకు మద్దతు ఇచ్చిన తెలంగాణ సీఎంకు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ధన్యవాదాలు తెలిపారు. ఈసమావేశంలో ఓవైసీతోపాటు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## 25మంది నక్సలైట్ల లొంగుబాటు..



బిజాపూర్ (ప్రజా మంటలు): ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో పెద్ద సంఖ్యలో నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఐదుగురి తలలపై మొత్తంగా రూ. 28లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)కు చెందిన వీరంతా గంగ్లూర్, భైరామ్‌గఢ్ ఏరియా కమిటీల్లో క్రియాశీలకంగా పనిచేసేవారని, వీరిలో ఇద్దరు మహిళలు సైతం ఉన్నట్లు బిజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. శంబటి మద్కం (23), జ్యోతి పునెం (27) మహేశ్ తేలంపై ఒక్కొక్కరి తలపై రూ. 8లక్షల చొప్పున రివార్డు ఉందన్నారు. శంబటి అనే మహిళ 2012 నుంచి ఉద్యమంలో చురుగ్గా ఉండేవారని, 2020లో సుక్మా జిల్లాలో, 2021లో బిజాపూర్‌లో భద్రతా సిబ్బందిపై జరిగిన భారీ దాడుల ఘటనల్లో ఆమె పాత్ర ఉందని తెలిపారు. విష్ణు కర్తమ్ అలియాస్ మోను, జైదేవ్ పొడియంలపైనా రివార్డు ఉన్నట్లు వెల్లడించారు.మావోయిస్టు భావజాలం పట్ల నిరాశ, ఉద్యమ నేతల దౌర్జన్యాలను ఎత్తిచూపుతూ వారు లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు. తమ ఎదుట లొంగిపోయిన వారికి రూ. 25వేలు చొప్పున సాయంతో పాటు ప్రభుత్వ పాలసీ ప్రకారం పునరావాసాన్ని కల్పిస్తామని ఎస్పీ వెల్లడించారు. బిజాపూర్ జిల్లాలో ఈ ఏడాదిలో ఇప్పటివరకు 170మంది సరెండర్ కాగా.. 346 మంది నక్సలైట్లు అరెస్టయినట్లు తెలిపారు.

## రైతులపై కంగనా వ్యాఖ్యలు

**- పార్టీకి సంబంధం లేదన్న బీజేపీ**

న్యూఢిల్లీ (ప్రజా మంటలు): బీజేపీ ఎంపీ, బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌కు పార్టీ హైకమాండ్ షాకిచ్చింది. రైతు నిరసనల విషయంలో ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోకుంటే మన దేశంలో కూడా బంగ్లాదేశ్ లాంటి సంక్షోభం ఏర్పడవచ్చంటూ ఆమె చేసిన వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బీజేపీ ప్రకటించింది. కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలకు పార్టీ బాధ్యత వహించబోదని స్పష్టం చేసింది. పార్టీ తరపున విధానపరమైన అంశాలపై మాట్లాడే అధికారం కంగనా రనౌత్‌కు లేదని, అందుకు ఆమెకు అనుమతి ఇవ్వలేదని తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటనలో బీజేపీ క్లారిటీ ఇచ్చింది. కంగనాను సున్నితంగా మందలించిన అధిష్ఠానం వివాదాస్పద వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కోరింది. భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని సూచించింది. సమ్మిళిత అభివృద్ధికి కంగనా కట్టుబడి ఉండాలని సూచించింది. సామాజిక సామరస్య విధానాల విషయంలో పార్టీ నిబద్ధతతో ఉందని పునరుద్ఘాటించింది. కాగా రైతుల ఉద్యమంపై కంగనా రనౌత్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల ఉద్యమంలో విదేశాల కుట్ర ఉందని అన్నారు. రైతు నిరసలను అదుపు చేయకపోతే బంగ్లాదేశ్ తరహా పరిస్థితులు వస్తాయని అన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో బీజేపీ అధిష్టానం ఈ దిద్దుబాటు చర్యలకు దిగింది. కాగా కంగనా రనౌత్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి కాదు. 2020లో రైతుల నిరసనల సమయంలో పంజాబ్‌కు చెందిన ఒక మహిళా రైతును 'బిల్కిస్ బానో'గా అభివర్ణించింది. అంతకుముందు ఢిల్లీలోని షాహీన్ బాగ్‌లో పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో పాల్గొన్న ఒక వృద్ధురాలిని ఉద్దేశిస్తూ... ఆ మహిళ రూ. 100కు అందుబాటులో ఉంటుందని, నిరసనల కోసం ఆమెను తీసుకెళ్లవచ్చునని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

**- బోయిన్‌పల్లి పరిధిలో రూ.8.5 కోట్ల విలువైన 8.5 కిలోల ఎఫిటమైన్ స్వాధీనం**

**- రాజేంద్రనగర్‌లో నైజీరియా మహిళ వద్ద డ్రగ్స్ పట్టివేత**



హైదరాబాద్ (ప్రజా మంటలు): నగరంలోని బోయిన్‌పల్లి పరిధిలో పోలీసులు భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. రూ. 8.5 కోట్ల విలువైన 8.5 కిలోల ఎఫిటమైన్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కారు, 3 సెల్‌ఫోన్‌ల్లు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం రాత్రి ముగ్గురు వ్యక్తులు జిన్నారం నుంచి ఎఫిటమైన్ డ్రగ్స్‌ను తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వాటిని బోయిన్‌పల్లి మీదుగా సికింద్రాబాద్ ప్యారడైజ్ వద్ద డెలివరీ చేసేందుకు కారులో వెళ్తున్నట్లు హెచ్‌న్యూ(హైదరాబాద్ నార్కోటిక్స్ వింగ్) పోలీసులు గుర్తించారు. బోయినపల్లి పోలీసుల సాయంతో డెయిరీ ఫామ్ రోడ్డు వద్ద నిందితుల వాహనాన్ని అడ్డగించారు. కారు డ్రైవర్ వినోద్, నాగరాజు, శ్రీశైలంను అదుపులోకి తీసుకున్నారు. కారు డిక్కీలో ఉంచిన ఎఫిటమైన్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు రాజేంద్రనగర్ పోలీసులు డ్రగ్స్ సీజ్ చేశారు. 50 గ్రాముల ఎండీఎంఏ, 25 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటిని బెంగళూరు నుంచి తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో నైజీరియాకు చెందిన మహిళను అరెస్టు చేశారు. మరో నలుగురు పరారీలో ఉన్నారు. దంపతులతో పాటు మరో ముగ్గురు కలిసి డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం.బోయిన్‌పల్లి వద్ద వాహన తనిఖీల్లో ఎఫిటమైన్ డ్రగ్స్ పట్టుబడిందని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ముగ్గురు నిందితుల నుంచి 8.5 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. దీనివెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# హైడ్రా కూల్చివేతలతో ఉలిక్కిపాటు

**బిఆర్ఎస్‌కు నిద్దర పట్టడం లేదా?**

**రేవంత్ లక్ష్యంగా ఎదురుదాడి రాజకీయాలు**

**ప్రజలు ఈసడించుకుంటున్నా..అవే విమర్శలు**

హైదరాబాద్ (ప్రజా మంటలు): పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్‌కు నిద్రపట్టడం లేదు. ప్రధానంగా కెసిఆర్ కుటుంబానికి, వారిని నమ్మకున్న ఒకరిద్దరు రాజకీయ నేతలకు అస్సలు నిద్రపట్టడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరవాత.. సిఎం రేంవత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, కార్యక్రమాలు, అమలు చేస్తున్న తీరు, చేపడుతున్న చర్యలతో బిఆర్ఎస్ నేతలకు నరంమీద పుండు సల్పినట్లుగా ఉంది. తట్టుకోలేక పోతున్నారు. రుణమాఫీని తట్టుకోవడం లేదు.హైడ్రా కూల్చివేతలను అస్సలు తట్టుకోవడం లేదు. ఎలాగైనా రేవంత్‌ను టార్గెట్ చేయాలన్న లక్ష్యంతా విమర్శలకు దిగుతున్నారు. తమపై వచ్చిన అవినీతి ఆరోపణలను పక్కన పెట్టి ఎదురుదాడి రాజకీయాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఎంగా కొనసాగితే ఇక తమకు మనుగడ ఉండదన్న భావనలో, భయంలో ఉన్నారు. రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే సిఎంగా రేవంత్ రెడ్డి ఉండకూడదన్నదే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావుల పాలసీగా ఉంది. అందుకే ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూసి భయపడుతున్నారు. విమర్శల కు పదను పెడుతున్నారు. ఒకటి తమ అవినీతి, అక్రమాలు బయటపడకుండా చూసుకోవడంతో పాటు... రేవంత్‌పై బురదజల్లే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. హైడ్రా కూల్చివేతలను స్వాగతించాల్సిన నేతలు విమర్శలు చేస్తున్నారు. పార్టీ మారడం కోసం పల్లా రాజేశ్వర రెడ్డిని వేధిస్తున్నారని హరీష్ రావు చేసిన విమర్శలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. పల్లా రాజేశ్వర రెడ్డి కాలేజీ అక్రమంగా ఎందుకు కట్టాడో నిలదీయకుండా సిఎం రేవంత్‌రెడ్డిని నిలదీయడం వారి దౌర్భాగ్యాన్ని సూచిస్తోంది. గత పదేళ్లుగా అక్రమాలను ప్రోత్సహించిన ఆనాటి మంత్రులు ఇప్పుడు కూడా అదే సాగాలని చూస్తున్నారు. అందుకే రేవంత్ సిఎంగా ఉన్నంత కాలం తెలంగాణలో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమనే భావనలో ఉన్నారు. అందుకే ప్రజా సమస్యలను పక్కన పెట్టిమరీ భారాస నేతలు కేవలం రేవంత్ రెడ్డినే టార్గెట్ చేసుకున్నారు. భారాస శ్రేణులను ప్రేరేపించడానికి, కాంగ్రెస్ శ్రేణులను రెచ్చగొట్టడానికి కెటీఆర్, హరీష్ వంటి వారు వ్యూహ రచన చేస్తున్నారు. రుణమాఫీ పేరుతో ఆందోళనలకు దిగడం, పల్లా రాజేశ్వర రెడ్డిని పక్కన పెట్టుకుని విమర్శలు చేయడం వంటివన్నీ ఇందులో భాగంగానే చూడాలి. ఉద్యమ సమయంలో మాదిరిగా సమయం చూసుకొని కాంగ్రెస్‌లో అవంతర్గత చిచ్చు రాజేయాలని పన్నాగం పన్నుతున్నారని అనిపిస్తోంది. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీపై, సంక్షేమం పట్ల ప్రభుత్వం పై పోరాడాల్సిన నైతిక బాధ్యతను భారాస విస్మరించి తమ తప్పులను కప్పిపు÷–చుకునేలా, రేవంత్‌ను తిట్టిపోయడమే లక్ష్యంగా రాజకీయాలు నడుపుతుందనే వాదనలు వస్తున్నాయి. ఽరాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన భారత రాష్ట్ర సమితి నేతలు రాజకీయ విలువలకు తిలోదకాలు ఇస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. ప్రతిపక్ష హోదాను తుంగలో తొక్కి, కాంగ్రెస్ ప్రభుత్వంపై కక్ష సాధింపు ధోరణిగా వ్యవహరించడం రాజకీయ పరిశీలకులను ఆశ్చర్య పరు స్తోంది. ప్రజా సమస్యలను అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి పోరాడాల్సిన భారాస నేతలు కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాత్రమే టార్గెట్‌గా చేసుకోవడం రాజకీయ ఎత్తుగడలో భాగంగానే చూడాలి. గతంలో మీరే ముఖ్యమంత్రి కావాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉచిత సలహాలు ఇవ్వడం, ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమం పై కొర్రీలు పెట్టే ప్రకటనలు చేయడం, రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గం పనితీరుపై పనిగట్టుకొని ఊహాజనిత ఆరోపణలు, విమర్శలు చేయడాన్ని సైతం ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకే రకంగా బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు.కెటీఆర్, హరీష్‌రావు లు అదేపనిగా రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం, విమర్శలు చేయడం, మీడియా సమావేశాలు, ట్విట్టర్లు వంటివి ఉపయోగించడం ఈ మధ్య అధికమైంది. మొన్న ఆర్టీసీ బస్సుల్లో ఆడపడుచులపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యాలు కూడా ఆయనలోని అసహనాన్ని బహిర్గతం చేశాయి. అయితే వ్యతిరేకత తీవ్రంగా ఆరవడవం, మహిళా కమిషన్ నోటీసులతో ఒక్కసారిగా నాలుక కరుచుకున్నారు.రైతు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా అంటూ గతంలో హరీష్ రావు ముఖ్యమంత్రికి విసిరిన సవాల్ చేసి భంగపడ్డాడు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడు దశల్లో రుణమాఫీ చేసిన సంగతి తెలిసి కూడా దానిపై పెద్ద ఎత్తున తప్పుడు ప్రచారానికి భారాస తెరలేపే ప్రయత్నం చేసింది. రైతుల పేరుతో ఆందోళనలకు దిగింది. కొన్ని ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రాజీనామా చేయాలంటూ ఏకంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం భారాస అసమనానికి పరాకాష్టగా కనిపిస్తోంది. మొన్న రేవంత్ రెడ్డి అధికారిక అమెరికా పర్యటనను కూడా కెటీఆర్ రాజకీయం చేయాలని ప్రయత్నించడం రేవంత్ పై వ్యక్తి గత కక్షకు అద్దం పడుతోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కూడా అంగీకరిస్తున్నారు. అంతేకాదు, రేవంత్ రెడ్డి మానసికంగా స్థిరంగా లేరని కేటీఆర్ చేసిన ఘాటైన మాటలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తుంది. భారాస నేతలు చెచ్చిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఫలితమే సిద్దిపేటలో హరీష్ రావు కార్యాలయంపై దాడిగా చూడాలి. భారాస నేతలు ఈ స్థాయిలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, కార్యక్రమాలు చేస్తున్నారో అందుకు ధీటుగా కాంగ్రెస్ శ్రేణులు ప్రతిఘటించే చర్యలకు దిగడం నిజంగా ఆందోళన కలిగించే అంశం. ప్రతిపక్షం నుంచి ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఏమో గానీ శాంతి భద్రతలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. ఏతావాతా రాజకీయాల్లో ఇప్పుడు సిఎంగా రేవంత్ ఉండడాన్ని బిఆర్ఎస్ నేతలు జీర్ణించుకోవడం లేదు. తమ ఉనికికి ముప్పుగా తయారైన రేవంత్‌ను తప్పించే వరకు ఎత్తులు వేస్తూనే ఉంటారు. యాగీ చేస్తూనే ఉంటారు.

# వేర్వేరు ప్రాంతాల్లో పలు విధాలుగా జన్మాష్టమి

**వైష్ణవాలయాల్లో నేడు కృష్ణాష్టమి వేడుకలు**

న్యూఢిల్లీ (ప్రజా మంటలు): భారతీయ సనాతన ధర్మంలో రాముడు, శివుడు, విష్ణువు, హనుమంతుడు వంటి వివిధ దేవుళ్లను మాత్రమే కాదు కనకదుర్గ, కాళికాదేవి, లక్ష్మీదేవి ఇలా రకరకాల దేవతలను కూడా పూజిస్తారు. వీరిలో శ్రీకృష్ణుడు అత్యంత ప్రీతిపాత్రుడు. చాలా మంది విదేశీయులు కూడా శ్రీకృష్ణునిపై భక్తి విశ్వాశాలను కలిగి ఉంటారు. ఎంతో భక్తిశ్రద్దలతో పూజిస్తారు. భగవంతుడిని ఎప్పుడైనా పూజించవచ్చు. అయితే హిందూ మతంలో కొంత మంది దేవుళ్ళను తిథుల ఆధారంగా ప్రత్యేకంగా పూజిస్తారు. ఇందుకు సంబంధించిన కొన్ని ప్రత్యేక పండుగలు ఉన్నాయి. ఉదాహరణకు చైత్రమసంలోని నవమిని శ్రీరామ నవమి అని.. భాద్రప్రదమాసంలోని చతుర్ధిని వినాయక చవితి అని శ్రీ కృష్ణుడి పుట్టిన తిధిని జన్మాష్టమి అని ఇలా చాలా ప్రత్యేకంగా జరుపుకుంటాం. శ్రీకృష్ణుని జన్మదినాన్ని.. కృష్ణ జన్మాష్టమిగా ఘనంగా భక్తులు జరుపు కుంటున్నారు. ఇందులో వైష్ణవాలయాల్లో మంగళవారం జన్మాష్టమిని జరుపుతున్నారు. రోహిణీ నక్షత్రంతో కూడుకున్న అష్టమినే వారు పరిగణనలోకి తీసుకుంటారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో జన్మాష్టమి వేడుకలను ఎంతో హృద్యంగా జరుపుకుంటారు. మధురలోని ప్రతి అణువణువున శ్రీకృష్ణుడు ఉన్నాడని విశ్వాసం. ఇక్కడ జన్మాష్టమి పండుగను రెండు భాగాలుగా జరుపుకుంటారు. మొదటి వేడుకగా ఝులన్ ఉత్సవం, రెండవ ఉత్సవం ఘాట్. ఝులన్ ఉత్సవం సందర్భంగా, మధురలోని ప్రజలు తమ ఇళ్లలో ఊయలలను ఏర్పాటు చేస్తారు. వాటిలో బాలకృష్ణుడి విగ్రహాలను ఉంచుతారు. ఈ ఊయలలో శ్రీకృష్ణుడు ఊగుతూ భక్తులు చేసే సేవలను అందుకుంటాడు. స్వామికి పాలు, తేనె, నెయ్యి, పెరుగుతో స్నానం చేయిస్తారు. ఆ తర్వాత కొత్త బట్టలు, నగలు ధరింపజేస్తారు. రెండవ భాగం ఘాట్ సంప్రదాయం ప్రకారం,.. ఆ ప్రదేశంలోని ప్రతి ఆలయానికి ఒకే రంగులో లేదా కృష్ణుడు జన్మించిన సమయంలో ప్రతి ఆలయంలో పూజలు ఏకకాలంలో జరుగుతాయి. ఆలయ గంటలు ఏకకాలంలో మోగుతాయి. భక్తులు రాధ కృష్ణ నామాలను జపిస్తారు. ఈ సమయంలో మధుర, బృందావన్ దేవాలయాలలో ఒక ప్రత్యేకమైన ఉత్సాహం కనిపిస్తుంది. మధ్యప్రదేశ్‌లో కూడా కృష్ణ జన్మాష్టమి పండుగను చాలా ఆనందంగా జరుపుకుంటారు. అయితే ఇక్కడ ఈ పండుగను కాస్త భిన్నంగా జరుపుకుంటారు. గత 100 సంవత్సరాలుగా శ్రీకృష్ణుడు జన్మించిన తర్వాత అతని జాతకాన్ని తయారు చేసే సంప్రదాయం ఉంది. ప్రతి సంవత్సరం ఇక్కడ స్వామికి నామకరణ ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సమయంలో శ్రీకృష్ణునికి రకరకాల పేర్లు పెడతారు.ద్వారక గుజరాత్‌లో ఉంది. మధురను విడిచిపెట్టిన తరువాత, శ్రీకృష్ణుడు ఇక్కడ స్థిరపడ్డాడని.. తన పరివారంతో చాలా సంవత్సరాలు నివసించాడని చెబుతారు. ఈ ప్రదేశం గొప్ప పౌరాణిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ నగరాన్ని శ్రీకృష్ణుడి అన్న బలరాముడు నిర్మించాడని కూడా నమ్ముతారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరం మొత్తం అందంగా అలంకరించబడుతుంది. ఇక్కడి ఆలయాల వైభవం కూడా పూర్తిగా భిన్నమైన రీతిలో కనిపిస్తుంది.

## అద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

**సుసంపన్నమైన లద్దాఖ్ నిర్మాణమే లక్ష్యం**

**ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా**



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి ప్రధాని మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతంలో కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. ఎక్స్ వేదికగా ప్రకటించారు. దీనికి సంబంధించిన కార్యచరణ త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా..'సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన లద్దాఖ్‌ను నిర్మించేందుకు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. షామ్, నుబ్రా, జన్‌స్కర్, ద్రాస్, చాంగ్‌థాంగ్ అనే ఐదు జిల్లాలను త్వరలో ఏర్పాటు చేయనున్నాం. దీని ద్వారా పాలన మరింత పటిష్టం అవుతుంది. ఇకపై ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు మెరుగ్గా అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని రాసుకొచ్చారు. 2019లో అప్పటి ఎన్డీయే ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఒకటి జమ్మూకశ్మీర్ అయితే మరొకటి లద్దాఖ్. అప్పట్నుంచి లద్దాఖ్ ప్రాంతంలో లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. ఈ ప్రాంతం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటుంది. తాజా నిర్ణయంతో జిల్లాల సంఖ్య ఏడుకు పెరగనున్నాయి. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం స్పందించారు. లద్దాఖ్ ప్రజలకు మంచి పాలన అందించేందుకు ఇది ఒక మంచి అవకాశం ఆయన చెప్పారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వ ఫలాలు కిందస్థాయి వరకూ చేరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లద్దాఖ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ఓ ట్వీట్ చేశారు.

## యూపీఐ తరహాలో యూఎల్‌ఐ సేవలు

**- డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ జర్నీలో యూఎల్‌ఐ కీలక భూమిక**

**- ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి**



బెంగళూరు (ప్రజా మంటలు): యూపీఐ సేవల ద్వారా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో కొత్తతరహా సేవలకు నాంది పలకనుంది. రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేయడం కోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ ను జాతీయస్థాయిలో త్వరలో లాంచ్ చేయనుంది. గతేడాదే 'ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్' పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఆర్‌బీఐ.. అవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దేశవ్యాప్తంగా సేవలు అందించేందుకు సిద్ధమైంది. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యూపీఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో.. రుణ వితరణలో యూఎల్‌ఐ కూడా అదే పాత్ర పోషించబోతోంది. దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ జర్నీలో యూఎల్‌ఐ కీలక భూమిక నిర్వహించబోతోందని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన దీనిపై మాట్లాడారు. భూ రికార్డులు మొదలుకొని, ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యూఎల్‌ఐ పనిచేస్తుందని చెప్పారు. దీనివల్ల రుణ ఆమోద పక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ పక్రియ అవసరం ఉండదని శక్తికాంతదాస్ వివరించారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ, వ్యవసాయ రుణాల జారీ వేగవంతం కానుందని పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను లాంచ్ చేశారు. ఆర్‌బీఐకి చెందిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ ద్వారా దీన్ని చేపట్టారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు సెకన్లలో జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భారతదేశంలో రిటైల్ డిజిటల్ చెల్లింపు వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే వచ్చినయూపిఐ చెల్లింపు వ్యవస్థ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో రుణ ఆమోదం వ్యవస్థ క్రమబద్ధీకరించబడుతుందని, తద్వారా చాలా తక్కువ సమయంలో ప్రజలకు రుణాలు ఇవ్వబడతాయన్నారు. తక్కువ మొత్తంలో రుణాలు తీసుకునే వారు దీని వల్ల ఎంతో ప్రయోజనం పొందుతారని గవర్నర్ అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ తర్వాత యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ ని త్వరలో దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. ఈ ప్లాట్‌ఫారమ్‌లో బహుళ డేటా ప్రొవైడర్‌లతో పాటు రుణ సంస్థలు వివిధ రాష్ట్రాల భూ రికార్డులను కూడా కలిగి ఉంటాయన్నారు. దీని ద్వారా మరింత డిజిటల్ సమాచారం అందుబాటులో ఉంటుందని శక్తికాంత దాస్ చెప్పారు. దీంతో చిన్న, గ్రామీణ ప్రాంతాల వ్యక్తులకు తక్కువ సమయంలో సులభంగా రుణాలు ఇవ్వవచ్చన్నారు. ఈ వ్యవస్థ ద్వారా భారీ డాక్యుమెంటేషన్ నుంచి బయటపడతారని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయం, ఎంఎస్ఎస్ఈ రంగానికి సంబంధించిన వ్యక్తులు రుణం తీసుకోవాలనుకునే వారికి మంచి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# జమ్మూకశ్మీర్ ఎన్నికలు..

**భాజపా 'తొలి జాబితా' విడుదల చర్చనీయాంశం**

## రెండు సార్లు విడుదల చేసిన బీజేపీ

దిల్లీ (ప్రజామంటలు): కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ తొలి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భాజపా 'తొలి జాబితా' విడుదల చర్చనీయాంశమైంది. తొలుత 44 మందితో జాబితాను విడుదల చేసిన కమలం పార్టీ.. కొన్ని గంటలకే దాన్ని ఉపసంహరించుకుంది. ఆ వెంటనే 16 మందితో మళ్లీ జాబితాలను విడుదల చేసింది. అసలేం జరిగిందంటే..? సోమవారం ఉదయం 44 మందితో భాజపా తొలి జాబితాను విడుదల చేసింది. తొలి విడతలో 15 మంది, రెండో విడత కోసం 10 మంది, మూడో దశకు 19 మంది అభ్యర్థులను ఖరారు చేసింది. అయితే, ఈ జాబితాలో ముగ్గురు కీలక అభ్యర్థుల పేర్లు లేకపోవడం చర్చనీయాంశమైంది. జమ్మూకశ్మీర్ భాజపా అధ్యక్షుడు రవీందర్ రైనా, మాజీ ఉప ముఖ్యమంత్రులు నిర్మల్ సింగ్, కవీందర్ గుప్తాకు తొలి జాబితాలో చోటు దక్కలేదు. ఈ క్రమంలోనే జాబితాను వెనక్కి తీసుకుంటున్నట్లు భాజపా ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కాసేపటికే 15 మందితో కమలం పార్టీ మళ్లీ జాబితాను విడుదల చేసింది. అనంతరం ఒకే ఒక్క అభ్యర్థి పేరుతో మరో జాబితాను ప్రకటించింది. 2019లో ఆర్టికల్ 370 రద్దవడంతో రాష్ట్ర హోదా కోల్పోయి కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. చివరిసారి 2014లో ఐదు దశల్లో జరిగాయి. ఈసారి మూడు విడతల్లోనే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ.. తొలిదశలో 24 అసెంబ్లీ స్థానాలకు, రెండు, మూడు దశల్లో వరుసగా 26, 40 స్థానాలకు పోలింగ్ జరగనుంది. సెప్టెంబరు 18న తొలి విడత, సెప్టెంబరు 25న రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబరు 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## ఆమె' అలుసా!

అమ్మతనం ఆపదలో పడింది!
పడతి బతుకు పడుతూ లేస్తూ
సాగే ఆక్రందనల పర్వమైంది
'ఆమె' ను నాగరిక ప్రపంచమే
నవ కీకారణ్యమై వేటాడుతోంది
కాంక్రీటు జనారణ్యంలో లేడీ
పులుల మధ్య లేడికూనైంది
అతివ అంతరిక్షాన్నే దాటి వస్తున్నా
కఠిన వాస్తవం మాత్రం కనికరం
లేకుండా మాటేసి కాటేస్తూనే వుంది
ఎదిగానని ఆమె అనుకొంటోంది
ఎదిగీ ఎదగని లోకాన్ని మరుస్తోంది!
దుశ్శాసనుడి సంతతి ఆమె
నమ్మకాన్ని తుంచేస్తూనే వుంది..
పురుషాధిక్య భావజాలం 'ఆమె'నో
భోగం బొమ్మలా చూపుతూ
మదాంధుల మెదళ్ళలో విషపు
విత్తులు జల్లి కీచకుల్ని పుట్టిస్తోంది
ప్రతి ఇల్లూ ఓ పాఠశాలై ప్రతి తండ్రీ
ప్రతి తల్లీ ప్రథమ ఉపాధ్యాయులై
యువతకు స్త్రీ విలువ బోధించాలి..
'ఆమె' ఈ లోకవనంలో విహరించాలి
తప్ప కీకారణ్యంలో ఒంటిగా చిక్కినట్టు
భక్షింప బడరాదు..!!

- భీమవరపు పురుషోత్తమ్
9949800253

# కేంద్రాన్ని నిలదీసే బాధ్యత చంద్రబాబుదే !

తెలుగువారు ఉన్నతంగా ఉండాలని ఆకాక్షించిన ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ఉద్దేశ్యం, లక్ష్యం మంచిదే అయినా అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి. ఆయన ఇప్పుడు ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలక భాగస్వామి. అందువల్ల తన పరిధి మేరకు కేంద్రంతో పోరాడాలి. సాగిలపడే రాజకీయాలకు స్వస్తి పలకాలి. అభివృద్ధి విషయంలోనూ, ప్రజలు ఎదుర్కొంటున్న జిఎస్టీ లాంటి సమస్యలపైనా గట్టిగా నిలదీయాలి. అప్పుడే చంద్రబాబును కూడా ప్రజలు పూర్తిగా నమ్ముతారు. కేంద్రం ఇంతకాలం నాన్చివేత ధోరణతో ఏకపక్షంగా వ్యవహరించింది. ఇప్పుడు ఉమ్మడి నిర్ణయాలకు అవకాశం ఏర్పడింది. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో పాటు, ఉమ్మడి ఎపి విభజన సమస్యలపైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దృష్టి సారించాల్సి ఉంది. ఈ విషయంలో మొహమాటాలకు పోకుండా..కాలయాపనకు తావులేకుండా కేంద్రంపై ఒత్తిడి తేవాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి దశాబ్దం కావస్తోంది. విభజన హామీలు అన్నీ అలాగే ఉన్నాయి. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న రీతిలో కాంగ్రెస్ విభజన చేసింది. తల్లినిబిడ్డను వేరు చేశారని ఆ తరవాత మోడీ అన్నారు. ఎవరు అధికారంలోకి వచ్చినా సమస్యలు మాత్రం గట్టెక్కలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. కేంద్రం అండగా లేకున్నా..సరైన సమయంలో పనులు చేయకున్నా..నిధులు విడుదల చేయకున్నా..అరకొర నిధులే విడుదల చేసినా.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మాత్రం నెట్టుకు పోతున్నాయి. ఇదే క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో అప్పులు మోయలేనంతగా తయారయ్యాయి. గతలంఓ పాలన చేసిన కెసిఆర్, జగన్ వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు అప్పులమూటను ప్రజల నెత్తిన పెట్టాయి. వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో ఇంకా ప్రకగతి సాధించాల్సి ఉంది. తిరుగులేని విజయాలు నమోదు చేసుకోవాలంటే కేంద్ర సహకారం కూడా కావాలి. పారిశ్రామిక ప్రగతి, ఐటి విస్తరణకు తోపడ్పాటు అవసరం. ఎపి రాజధాని అమరావతికి 15వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించినా..వాటిని అప్పులు రూపంలో ఇవ్వడం సరికాదు. ఈ క్రమంలో ఎపికి ప్రత్యేకహోదా అన్నది ఇక ముగిసిన అధ్యాయం కావడంతో కనీసం అభివృద్ధి పథకాలతో అయినా ఆదుకోవాలి. వివిధ రంగాల్లో తోడ్పాటు అందించాలి. దశాబ్దకాలంగా దీనిపై దాగుడు మూతలు ఆడారు. చంద్రబాబును విమర్శించి గద్దెనెక్కిన జగన్ కూడా దాగుడు మూతల్లో ఆరితేరారు. తన కార్యం నెరవేరితే చాలన్న తీరులో ఆయన కేంద్రంతో సఖ్యంగా ఉన్నా..ఎపికి ఒనగూరిన ప్రయోజనం లేకుండా పోయింది. వ్యక్తిగత ఆస్తులు పెంచుకున్నారు. కేంద్రాన్ని నొప్పించకుండా కాలం వెళ్లబుచ్చుతూ వచ్చారు. రాజధాని అన్నది లేకుండా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంలో కెసిఆర్ తన స్వార్థం చాటారు. అప్పులు చేసి, పనికిరాని ప్రాజెక్టుకు కట్టారు. ఒక్క కాళేశ్వరమే గాకుండా మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి భారీ జలాశయాలను నిర్మించి, రైతులను రాష్ట్రాన్ని నిండా ముంచారు. విద్యుత్ నిరంతరంగా ఉంటే పారిశ్రామకి ప్రగతికి ఢోకా ఉండదని భావించి ఇందులో దేశంలోనే ఎవరూ చేయని సాహసం చేశానని చెప్పుకున్నారు. తీరా అధికారం కోల్పోయాక లెక్కలు తీస్తే అందులోనూ అప్పుడు చేశారు. ఎపిలో కేంద్రం అడందండలు ఇచ్చినా..నిధులు సమకూర్చినా పోలవరం ఇంకా నానుతూనే ఉంది. రాజధాని అమరావతి అటకెక్కింది. రెండు రాష్ట్రాల మధ్య ఈ పదేళ్ల కాలంలో జరిగిన అభవృద్ధిని పోల్చడానికి ఇంతకన్నా గీటురాళ్లు అక్కర్లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు తరవాత రాష్ట్రాలకు ప్రత్యేక హోదాలను పక్కన పెట్టారు. ఈ కారణంగానే ఎపికి ప్రత్యేక హోదా అన్న అంశం ఇక తెరపైకి రావడం లేదు. మళ్లీ దీనిపై పోరాడాలన్న ఆలోచన కూడా సరికాదు. అయితే ఎపితో పాటు తెలంగాణ సమస్యలను పరిష్కరించి నిధులు కేటాయించే విషయంలో కేంద్రం ఉదారంగా ఉండాలి. అనేక సమస్యలు ఉన్నాయి. వాటిని త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేయాలి. రాష్ట్రాల మధ్య అంతరాలు లేకుండా చూడాలి. రాష్ట్రాలు బలపడేలా కేంద్రం అందుకు సహకరించాలి. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలను అభివృద్ధి లో ముందుండేలా చేయాలి. ఇందులో భాగంగా ఎపి విభజనకు సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామనీ, పన్ను రాయితీలను కల్పిస్తామనీ, ఆదాయంలో ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేస్తామనీ ఆనాటి ప్రధాని మన్మోహన్ చెప్పిన హామీలేవీ అమలుకు నోచుకో లేదు. రాష్ట్రంలో బాగా వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి ప్యాకేజీకి కూడా అతీగతీ లేదు. రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపు విషయమై కేంద్రం నోరు మెదపడం లేదు. విభజన సమస్యలు,అసెంబ్లీ సీట్ల పెంపు, ఉద్యోగుల పంపకాలు, కొత్త రాష్ట్రానికి రాజధాని నిర్మించడం, ఆర్థికంగా అండగా నిలబడడం వంటి సమస్యలన్నీ మిధ్య అని తేలిపోయింది. ఇప్పటకీ పదేళ్లు పూర్తి అయినా... ఇంకా అనేక సమస్యలు వెన్నాడుతూనే ఉన్నాయి. ఆయా సమస్యలను ఎంత త్వరగా పరిష్కరించారో వాటిని బట్టి కేంద్ర ప్రభుత్వ పనితీరును గుర్తించాల్సి ఉంటుంది. కానీ ఈ విషయంలో కేంద్రం పనితీరు గత కొన్నేళ్లుగా పరిశీలిస్తున్నా సానుకూల ధోరణి కానరావడం లేదు. ఏడు మండలాలను ఆగమేఘాల మీద ఎపిలో కలుపడానికి చొరవ చూపిన తెగువ మిగతా విషయాలపైనా చూపివుంటే ఈ పాటికి విభజన సమస్యలు కొలిక్కి వచ్చేవి. కీలక నిర్ణయాలు సత్వరంగా తీసుకుంటే వాటి ఫలాలు ప్రజలకు చేరుతాయి కనుక ప్రభుత్వం త్వరగా నిర్ణయాలు తీసుకోవాలి. నదీజలాల విషయంలో కూడా తాత్సారం కారణంగా తరచూ విభేదాలు వస్తూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా అవసరం లేదని, విభజన చట్టంలో పేర్కొన్న హామీలన్నీ నెరవేర్చామం టున్నారు. కనుక రాజకీయ నాయకులు కూడా ఈ విషయమై రాజకీయం చేయకుండా ఎపి అభివృద్ధితో పాటు ఆర్థికంగా కేంద్రసాయంపై పోరాడాలి. రాజధాని లేకుండా కొత్త రాష్ట్రం మనుగడ సాగుతోంది. ఇచ్చిన హామీ ప్రకారం వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించాలి. రెవెన్యూ లోటులో రాష్ట్రం ఉంది. రాయలసీమ, ఉత్తరాంధ్ర మొత్తం ఏడు జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమే సహకరించి పూర్తి చేయాల్సి ఉంది. విభజన హామీల మేరకు తెలంగాణకు కూడా న్యాయం జరగాలి. ఇలా రెండు రాష్ట్రాలకు విభజన చట్టం అమలు చేయకుండా తప్పుడు ప్రకటనలు ఇస్తోందని కేంద్రం రుజువు చేసుకుంది. పోలవరం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది గోరంత, దీని నిర్మాణానికయ్యే వ్యయం కొండంత అని తేలిపోయింది. ప్రత్యేక హోదా, పన్ను మినహాయింపు, రెవెన్యూ లోటు భర్తీకి పదేళ్ల పాటు పదివేల కోట్లు, వెనుకబడిన ఏడు జిల్లాలకు 30వేల కోట్లు ప్రత్యేక ప్యాకేజి, పోవలరం కేంద్రమే పూర్తి చేయడం వంటివి నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రానిదే. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు సత్వర నిర్ణయాలు తీసుకునేలా ఒత్తిడి చేయాలి. అలాగే ప్రజలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలి.

# ఈ మరణాలకు కారకులెవరు..??



ఈ మధ్య ఆంధ్రప్రదేశ్లో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్లో ఎసెన్షియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి విధుల్లో ఉన్న పద్నాలుగు మంది చనిపోయారు. అనేకమంది గాయపడ్డారు. ఇవి తక్షణ ప్రభావాలు మాత్రమే. భవిష్యత్తులో ఈ పరిశ్రమలో పనిచేస్తున్న ఇతర కార్మికుల మీద దీని ప్రభావాలు కనిపించొచ్చు. ప్రమాదాలు జరిగిన వారం పది రోజులు ప్రజలలో మీడియాలో హంగామా ఉంటుంది. తరువాత షరామామూలే !

అలా కాకుండా ప్రమాదాలు ఎదుర్కోడానికి పటిష్టమైన చర్యలు పరిశ్రమ యాజమాన్యం తీసుకోవాలి. సంబంధిత ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి. మమ అన్న రీతిలో తనిఖీలు చేస్తే ఇటువంటి ప్రమాదాలే సంభవిస్తాయి. ఇదేమి దేశంలో మొదటి ప్రమాదం కాదు. ఇంతకు ముందు ఎన్నో జరిగాయి. భోపాల్ గ్యాస్ ( మిథైల్ ఐసోసైనైడ్ ) ఉదంతం జరిగి చాలా రోజులైనా కూడా ఇప్పటికీ అప్పటి కార్మికులమీద ఆ వాయు ప్రభావం చూపుతుంది. ఇక్కడ కేవలం ప్రభుత్వాలను తప్పు పట్టలేం. ఎందుకంటే ప్రభుత్వాలకు అనేక బాధ్యతలు ఉంటాయి. సంబంధిత అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలదే తప్పు. ప్రమాదల నుంచి పాఠాలు నేర్చుకుని భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి.

**ఈ ప్రదేశాలలో ముప్పు ఎక్కువ:**

అధిక శబ్ధం, వైబ్రేషన్లు, రేడియేషన్లు, విద్యుత్ పరికరాలు, బాయిలర్ల వద్ద ప్రమాదాలు జరగడానికి అవకాశాలెక్కువ. అధిక శబ్దం కార్మికుల వినికిడిని దెబ్బతీస్తుంది. పనిచేసే వారి కమ్యూనికేషన్‌కు ఆటంకం కలిగించడంతోపాటు హెచ్చరికలను వినడం కష్టతరం చేస్తాయి. చేసే పనిపై ఏకాగ్రతను భంగం కలిగిస్తాయి. కార్మికుల అలసటను పెంచుతాయి. ఒత్తిడి, చిరాకు,నిద్ర రుగ్మతలకు కారణమవుతాయి. పనితీరును తగ్గిస్తాయి. వైబ్రేటింగ్ మెషినరీ దగ్గర పనిచేసేటప్పుడు వైబ్రేటింగ్ చేతుల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. దీర్ఘకాలం గురైతే చేతులుకు సంబంధించిన వ్యాధులు వస్తాయి. శక్తి ఉత్పత్తి, ఔషధాల తయారీ, పరిశోధన వంటి పరిశ్రమలలో అయోనైజింగ్ రేడియేషన్ శరీర కణంలోని డిఎన్ఎలో రసాయన మార్పులను ఉత్పత్తి చేయడం ద్వారా శరీర కణాలపై దాడిచేసి క్యాన్సర్ రావొచ్చు. విద్యుత్తు ప్రమాదాలు కార్మికులను చంపవచ్చు లేదా తీవ్రంగా గాయపరచవచ్చు. తీవ్రమైన శీతల వాతావరణం కూడా కార్మికులకు అనేక రకాల ఆరోగ్య రుగ్మతలను పెంచడంతో పాటు కార్మికుల ఆరోగ్యంపై ప్రభావం చూపి దేశ ఆర్థిక వ్యవస్థలపై వినాశకరమైన ప్రభావాలను కలిగిస్తాయి.

**ప్రపంచవ్యాప్త మరణాలు:**

అంతర్జాతీయ కార్మిక సంస్థ తాజా అంచనాల ప్రకారం 340 కోట్ల ప్రపంచ శ్రామికశక్తిలో 241కోట్ల కార్మికులు అధిక వేడికి గురవుతున్నారు. 18,970 పని సంబంధిత మరణాలుకు, 20.9 లక్షల మంది ఆయుర్దాయం తగ్గడానికి, 2.62 కోట్ల దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధిబారిన పడడానికి అధిక వేడి కారణం. 160 కోట్ల కార్మికులు అతి నీలలోహిత కిరణాల రేడియేషన్‌కు గురై చర్మ క్యాన్సర్‌తో ఏటా 18,960 కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు.




**తగు జాగ్రత్తలు తీసుకోవాలి:**

పనిచేసే వారి ఆరోగ్యం, భద్రత, ప్రమాదాలు జరగకుండా నిర్దిష్ట నివారణ చర్యలు తీసుకోనే బాధ్యత వందశాతం యాజమాన్యాలదే. పరిశ్రమలు కేంద్ర, రాష్ట్ర చట్టాలకు ప్రమాణాలకు అనుగుణంగా కార్మికులను, ప్రజలను పర్యావరణాన్ని రక్షించడానికి అవసరమైన భద్రతాచర్యలు తీసుకోవాలి. ఉత్పాదక ప్రక్రియ వ్యర్థాలును శుద్ధిచేసి హానిలేని కారకాలుగా మార్చడం, పారవేయడం లాంటి సమర్థవంతమైన యేర్పాట్లు చేయడం ప్రతీ పరిశ్రమ విధి. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేటట్లు దుమ్ము, పొగ బయటకు పోయేటట్లు, గాలిలో అనుకూలమైన తేమ ఉండేటట్లు చూడాలి. ప్రమాదకరమైన పొగలు, వాయువులు లీకైతే ప్రమాదం జరగకుండా రక్షణ వ్యవస్థ ఉండాలి. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు పనిచేసేవారు సురక్షితంగా తప్పించుకునే మార్గాలు, మంటలను ఆర్పడానికి అవసరమైన పరికరాలు ఉండాలి. అధిక ఉష్ణోగ్రతకు తట్టుకునే వస్త్రాలను, కళ్లకు రక్షణ కలిగించే పరికరాలను కార్మికులకు అందించాలి. నైపుణ్యం లేని వారిని, పిల్లలను పనిలో పెట్టుకోగూడదు.

డి జె మోహన రావు
9440485824

# గల్ఫ్ లో డ్రగ్స్ ఉచ్చులో తెలంగాణ యువకులు

**గల్ఫ్ జైళ్లలో 4,630 మంది భారతీయులు**



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

ఉన్న ఊరిలో ఉపాధి కరువై, పొట్టచేత పట్టుకుని ఎడారి దేశానికి వెళ్లి నాలుగు రూపాయలు సంపాదించ వచ్చుననే ఆలోచనలతో గల్ఫ్ బాట పట్టిన యువకులు అనూహ్యంగా అవాంఛిత అలవాట్లకు లోనై, జైలు పాలు అవుతున్నారు.
కఠినమైన చట్టాలు ఉండే గల్ఫ్ దేశాలలో తెలంగాణ యువత తెలిసీ తెలియక, అవగాహన లేకుండా డ్రగ్స్ ఉచ్చులో పడి జీవిత ఖైదు అనుభవిస్తున్న సంఘటనలు హృదయ విదారకంగా ఉన్నాయి. ఒళ్ళు నొప్పి మాత్రలు, గసగసాలు, మత్తు పదార్థాల సరఫరా రాకెట్ లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

2023 ఆగస్టు 11న లోక్ సభకు ఇచ్చిన సమాచారం ప్రకారం 4,630 మంది ప్రవాస భారతీయులు ఆరు అరబ్ గల్ఫ్ దేశాల్లోని జైళ్లలో మగ్గుతున్నారు. వీరిలో రకరకాల కేసులలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక శిక్షలు పడిన ఖైదీలు, విచారణ ఖైదీలు కూడా ఉన్నారు. యూఏఈ లో (1,611), సౌదీ అరేబియా లో (1,461), ఖతార్ లో (696), కువైట్ లో (446), బహరేన్ లో (277), ఒమాన్ లో (139) మంది జైళ్లలో ఉన్నారు.

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలానికి చెందిన 24 ఏళ్ల యువకుడు జనవరిలో మత్తు పదార్థాలు కేసులో అనుమానితుడిగా యూఏఈ దేశంలోని దుబాయిలో అరెస్టయ్యాడు. ప్రస్తుతం అబుదాబి లోని సుహాన్ సెంట్రల్ జైల్లో మగ్గుతూ విచారణను ఎదుర్కొంటున్నాడు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన ఒక యువ ఇంజనీర్ జాతీయ భద్రతా కేసులో నాలుగేళ్ల క్రితం అరెస్టయి అబుదాబి జైల్లో మగ్గుతున్నాడు.

నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి, జగిత్యాల జిల్లా కన్నాపూర్ కు చెందిన ఇద్దరు కార్మికులు ఒళ్ళు నొప్పి మాత్రల కేసులలో, కామారెడ్డి జిల్లా కరడ్ పల్లి కి చెందిన ఒక కార్మికుడు గంజాయి కేసులో వేరు వేరుగా దుబాయి జైల్లో గత పదేళ్లుగా మగ్గుతున్నారు. ఈ ముగ్గురి కుటుంబ సభ్యులు 2016 లో ఢిల్లీ వెళ్లి అప్పటి విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు.

విదేశాల్లో ఖైదు చేయబడిన భారతీయులకు కాన్సులర్ అసిస్టెన్స్ (దౌత్య సహాయం), లీగల్ ఎయిడ్ (న్యాయ సహాయం) అందించాలి. కార్మికులకు గల్ఫ్ దేశాల చట్టాలపై అవగాహన కల్పించడానికి ప్రభుత్వం చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలి. ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ కు అధికం నిధులను కేటాయించి పేద కార్మికులను ఆదుకోవాలి. ఉచిత న్యాయ సహాయం అందించడానికి ఎంబసీలలో ప్యానల్ లాయర్ల సంఖ్యను పెంచాలి.



# వడ్లకొండలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**జనగామ ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా స్థానిక ఎబివిపి జిల్లా నాయకులు చిలువేరు హర్ష వర్ధన్ మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు కేవలం భగవంతుడే కాదు నేటి మానవాళికి ఆదర్శప్రాయం వారు చెప్పిన ధర్మ మార్గాలలో యువత అంత నడవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాకూబ్, రాజు, రాము, బన్నీ, రాజు, కార్తీక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నవరాత్రోత్సవాలపై సమీక్షా సమావేశం



**సికింద్రాబాద్ ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** సనత్ నగర్ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. త్వరలో రానున్న గణేశ్ నవరాత్రోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై కన్వీనర్ నర్సింగం సతీష్ కార్యవర్గ సభ్యులతో సనత్ నగర్ లోని కార్యాలయంలో సమావేశం అయ్యారు. గణేశ్ మండపాల నిర్వహణకు కావాల్సిన విద్యుత్, పారిశుద్ధ్యం నిర్వహణ, పోలీసుల అనుమతి తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. అమీర్ పేట, సనత్ నగర్, బేగంపేట ప్రాంతాల ప్రతినిధులు సంజీవయ్య, రాహుల్, రన్వీర్, సాయి ప్రకాశ్, శ్రీనివాస్. బైరం ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

# రైతు బజార్ లో హమాలీ కూలీలకు ప్రత్యేక గది ఏర్పాటు



**జగిత్యాల ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** జగిత్యాల రైతు బజార్ లో హమాలీ కూలీలకు ప్రత్యేక గది ఏర్పాటుకు గతంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రైతు బజార్లో హమాలీ కూలీల కోసం ప్రత్యేక గదిని కేటాయించగా ఈరోజు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి శాలువా తో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రైతు బజార్ హమాలి సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకం సతీష్, హమాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్




**కోరుట్ల ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన ఏడు లక్షల నలపై ఎనిమిది వేల ఐదు రూపాయల విలువగల 28 సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు కోరుట్ల మండలానికి చెందిన నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల రూపాయల విలువగల 15 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు దాటిన ఇప్పటికీ వారు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి ప్రజలకు అందుబాటులో ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, పెన్షన్ల పెంపు పై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవడం లేదని, దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ మాజీ సర్పంచ్ రాజేష్ మైనారిటీ నాయకుడు ఫాహిమ్, సంగెం వెంకట్రావు, బిఆర్ఎస్ నాయకులు పొట్ట సురెందర్, జ్వాల వినోద్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు చైర్మన్లు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ పెన్షన్ స్కీంతో ఉద్యోగులకు మేలు జరగదు

**సిపిఎస్ లాంటిదే యుపిఎస్**

**యుపిఎస్ విధానంలో సామాజిక భద్రత లేదు**

**టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీనివాస్**



**జనగామ ఆగస్టు 26 (ప్రజామంటలు) :** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి 2025 నుంచి అమల్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ విధానం తో మేలు జరగదని, యుపిఎస్ విధానంలో సామాజిక భద్రత లేదని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ అన్నారు. యుపిఎస్ గురించి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగి వేతనం నుండి 10 శాతం చెల్లించి రిటర్మెంట్ తర్వాత తను పొదుపు చేసుకున్న డబ్బులు తానే పెన్షన్ గా పొందే విధానం సరైనది కాదని, యుపిఎస్ విధానానికి సిపిఎస్ విధానానికి పెద్దగా మార్పులు లేవని అన్నారు. ఈ కొత్త పథకం యుపిఎస్ ప్రకారం కూడా పది సంవత్సరాల సర్వీస్ ఉన్న ఉద్యోగి చనిపోతే తన కుటుంబానికి 10 శాతం మాత్రమే పెన్షన్ గా చెల్లిస్తారని, కుటుంబ పెద్ద మరణించి రోడ్డున పడ్డ కుటుంబ 10 శాతం పెన్షన్ తో ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. యుపిఎస్ స్కీమ్ సీపీఎస్ కు మరో రూపమే తప్ప వేరేది కాదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో ప్రకటించిన గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ వంటిదేనని ఇది పాత పెన్షన్ విధానానికి ఎంత మాత్రం ప్రత్యామ్నాయం కాజాలదని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల నుంచి పది శాతం వేతనాన్ని యుపిఎస్ కాంట్రిబ్యూషన్ గా సేకరించి ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలలో పెట్టుబడులుగా పెట్టి, వచ్చిన లాభంతో పెన్షన్ ఇవ్వడానికి సిద్ధపడిందని ఇది ఉద్యోగుల జీతం సొమ్ముతో వ్యాపారం చేయడం లాంటిదని అన్నారు. ఈ యూనిఫైడ్ పెన్షన్ పథకాన్ని అందరూ తిరస్కరించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా ఓపిఎస్ అమలు చేసే వరకు టిపిటిఎఫ్ పోరాటం చేస్తుందని అన్నారు.

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**మెట్ పెల్లి ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.సోమవారం మెట్ పల్లి పట్టణం లోని దుబ్బవాడలో ఏర్పాటు చేసన కార్యక్రమంలో 40 సీసీ కెమెరాలను స్థానిక ప్రజలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని,నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు .రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. మెట్పల్లి పట్టణంలో ఈ మధ్యకాలంలో రెండు సంవత్సరాల బాలుడు కిడ్నాప్ కేసును సీసీ కెమెరాల ద్వారా గుర్తించి 16 గంటల్లోనే చేదించడం జరిగిందని అన్నారు.సిసి కెమెరాల ద్వారా సేకరించిన సాక్ష్యాల ద్వారా నేరస్థుడు పాల్పడిన నేరాన్ని కోర్టు నిరూపించ వచ్చని అన్నారు. సీసీ కెమెరాలను ప్రధాన రోడ్డు మార్గాల్లో ఏర్పాటు చేయడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలపై తగు సమీక్షా జరిపి రోడ్డు ప్రమాదాల నివాణకు తగిన జాగ్రత్త లో తీసుకోవచ్చు అన్నారు. జిల్లా ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు లో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో కృషి చేసిన స్థానిక ప్రజలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉమ మహేశ్వర రావు, మెట్ పల్లి సి.ఐ నిరంజన్ రెడ్డి మరియు ఎస్.ఐ లు చిరంజీవి ,రాజు, కాలనీ ప్రజలు, స్థానిక వ్యాపారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇస్కాన్ ఆలయంలో బారులు తీరిన కృష్ణ భక్తులు

**లకోరుట్ల ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** మానవాళి మనుగడకు అత్యంత అవసరమైన ప్రేమతో ప్రపంచాన్ని జయించవచ్చని ఆప్యాయత ద్వారా తోటి మానవులను కుటుంబ సభ్యుల వలే భావించుకొని ముందుకెళ్లాలనే జీవిత సత్యాలను బోధించే శ్రీ కృష్ణ పరమాత్ముని పుట్టినరోజు వేడుకలను పెద్దాపూర్ ఇస్కాన్ టెంపుల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. జన్మాష్టమి పురస్కరించుకొని ఇస్కాన్ ఆలయంలో రాధాకృష్ణులకు అనేక రకాలైన రంగురంగుల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రీ రాధాకృష్ణుల దర్శనం కోసం ఉదయం నుండి ఇస్కాన్ ఆలయానికి వెళ్లే దారిలో కిలోమీటర్ పొడవున వాహనాల పార్కింగ్ తో పాటు ఆలయంలో శ్రీ రాధాకృష్ణుల దర్శనం కోసం భక్తులు సుమారు గంట నుండి రెండు గంటల వరకు క్యూ లైన్ లో హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ హరే హరే అనే శ్రీ కృష్ణ సంకీర్తనలతో శ్రీ రాధాకృష్ణులను దర్శనం చేసుకుని స్వామివారి దివ్య ప్రసాదాన్ని స్వీకరించి ఇస్కాన్ ఆలయం నేతృత్వంలో ఏర్పాటు చేసిన భగవద్గీత, రామాయణం, మహాభారతం గ్రంథాలతో పాటు సుగంధ ద్రవ్యాలు స్వామివారి ప్రసాదాలను కొనుగోలు చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. శ్రీ రాధాకృష్ణుల దర్శనార్థం విచ్చేసిన భక్తులందరికీ ఇస్కాన్ ఆలయం ఆధ్వర్యంలో స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ సమీపంలోని గోవులకు ఆహారాన్ని అందజేసి ఆలయంలో ప్రభూజీలచే శ్రీకృష్ణుని జీవిత చరిత్ర భగవద్గీత లోని ముఖ్య అంశాలను వినడానికి గంటలసేపు వేచి ఉన్నారు. భక్తుల సౌకర్యార్థం హరే కృష్ణ ఆలయం నిర్వహకులు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయగా సేద తీరేందుకు పచ్చని చెట్లు కింద కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడిపారు.

# కళా రత్న పురస్కార అవార్డు అందుకున్న రామంచ భరత్

**జమ్మికుంట ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** తెలంగాణ రాష్ట్ర స్థాయి కళారత్న పురస్కార అవార్డు అందించి ఘనంగా సన్మానించిన కళారవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు విష్ణుదాసు గోపాల్ రావు కి మరియు తెలంగాణ భాష సంస్కృతిక శాఖ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు. కేశపట్నం మండల కేంద్రంలో ఆగస్టు 25 ఆదివారం కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ సంస్థ 24వ వార్షికోత్సవం సందర్భంగా కళారవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ మరియు తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంలో జానపద కళోత్సవాలు నిర్వహించి తెలంగాణ వ్యాప్తంగా అనేక సామాజిక ఉద్యమాలలో ఆటపాటలతో రచనలతో ప్రజల్లో చైతన్యం రగిలించి సుదీర్ఘంగా కళా రంగంలో రాణిస్తున్న. కవులు రచయితలు నాయకులను గుర్తించి



తెలంగాణ రాష్ట్ర స్థాయి కళారత్న పురస్కార అవార్డును కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ శాసనసభ్యులు గారి చేతుల మీదుగా అందించి ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కు,సంస్థ అధ్యక్షులు విష్ణుదాసు గోపాల్ రావు కి ప్రధాన కార్యదర్శి కన్నన్ దురైరాజ్ కి సంస్థ కార్యవర్గానికి మరియు తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు ఆకునూరి దేవయ్య, సల్వాజీ ఈవెంట్స్ అధినేత ప్రముఖ గాయకులు సల్వాజీ ప్రవీణ్ సంధ్య, ప్రముఖ రచయిత గాయకులు తెల్లం మురళీమధు గారు, ప్రముఖ రచయిత వెన్నెల శ్రీనాథ్, రచయిత గాయకులు ఓరుగంటి శేఖర్ ,ప్రముఖ కవి కల్కోటి కిషన్ రావు వడ్లకొండ అనిల్ కుమార్ ఏర్పుల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన మడి పల్లి పెద్ద చెరువు రక్షణే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్**

**100 ఎకరాల చెరువు, చివరికి రెండు ఎకరాలు మిగిలింది**

**గ్రామానికి పెద్దదిక్కుగా ఉన్న చెరువు కబ్జా కోరుల వలలో చిక్కిపోయింది**





**జమ్మికుంట ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** ఒకప్పుడు ఊరిని రక్షించినటువంటి చెరువు నేడు దిక్కుతోచని స్థితిలో కబ్జాకోరులో కొట్టుమిట్టాడుతుంది. దాదాపు 60 నుంచి 100 ఎకరాల విస్తీర్ణం ఉన్నటువంటి మడిపల్లి ఊర పెద్ద చెరువు నేడు కేవలం రెండున్నర ఎకరాల విస్తీర్ణంకు పడిపోయింది. దీనంతటకి కారణం గ్రామానికి పెద్దలుగా ఉన్నటువంటి దొరలు చెరువును తమ పేరున చేయించుకొని దానిని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు అమ్మటం జరిగింది. దీంతో కొన్నటువంటి రైతులు సాగు చేస్తూ రావడం జరుగుతుంది. చెరువును తమ పేరున రాయించుకోవడం నేరం అంతకుమించి దానిని అమ్ముకోవడం ఇంకా ఘోరమైనటువంటి పరిస్థితి. గ్రామాన్ని రక్షించినటువంటి చెరువు నేడు కబ్జాకోరుల వలలో చిక్కి త్రాగునీరు అందించలేని పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు సాగునీరు కోసం దాదాపు ఈ చెరువు కింద మూడు వేల ఎకరాల విస్తీర్ణం సాగు అయ్యేది నేడు ఈ చెరువు కింద సాగు అనేది లేకుండా పోయింది బోరుబావులు. తప్పితే ప్రకృతి మీద ఆధారపడడం తప్ప చెరువును నమ్ముకొని ఉన్నటువంటి రైతుల పరిస్థితి గోరాతి ఘోరంగా మారిపోయింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువుల రక్షణ కోసం ప్రయత్నాలు చేసినప్పటికీ మడిపల్లి పెద్ద చెరువును మాత్రం ముట్టుకున్న పాపాన పోలేదు. చెరువు రక్షణ కోసం కొన్ని నెలలుగా చెరువు దగ్గరే టెంట్ వేసుకొని దీక్షలు చేసినప్పటికీ చెరువును రక్షించినటువంటి పరిస్థితి మాత్రం అవుపడలేదు. నేడు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఎంతటి కబ్జాకోరులైన చెరువులు ఆక్రమించిన బడా బాబులను సైతం వాళ్ళు చేపట్టిన నిర్మాణాలు సైతం కూల్చినటువంటి సంఘటనలు మనం నేడు చూస్తూ ఉన్నాం. నేడు ప్రజా ప్రభుత్వం లో హైడ్రా పేరుతో అక్రమ నిర్మాణాలు చేపట్టిన చెరువులు కబ్జా చేసిన వాటిని తిరిగి తీసుకున్నటువంటి సంఘటనలు మనం నేడు చూస్తూ ఉన్నా. కాబట్టి మడిపల్లి గ్రామానికి పెద్దదిక్కుగా ఉన్నటువంటి పెద్ద చెరువును పరిరక్షించి ప్రజా ప్రభుత్వంలో కబ్జాకు గురి అయిన చెరువును పునర్నిర్మిస్తామని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకమళ్ళ అశోక్ తెలిపారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పూర్వకాలంలో ఉన్నటువంటి చెరువు విస్తీర్ణం యధాస్థితికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని చెరువులను రక్షించడమే మా ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యమని తెలిపారు.

# సూరారం గ్రామంలో భక్తిశ్రద్ధలతోని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించిన ప్రబోధ సేవా సమితి సభ్యులు

**ఎల్కతుర్తి ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో శ్రీరామోజు రమేష్ చారి హిమబిందు దంపతుల ఇంటి వద్ద సోమవారం త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ చక్రవర్తి శతాధిక గ్రంథకర్త ఇందు జ్ఞాన ధర్మ ప్రదాత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి ఆశీస్సులతో హుజురాబాద్ కమిటీ శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరుగుతాయని తెలియజేశారు. 26వ తేదీ సోమవారం ఉదయము 8 గంటలకు పూజా మందిరం వద్ద భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణునికి పూజా కార్యక్రమం భగవద్గీత పారాయణముతో ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. 28వ తేదీ బుధవారం రోజున ఊరు ఎరిగింపు కోలాట నృత్యాలతో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు అప్పటివరకు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు సాయంకాలం ఆరు గంటలకు పూజా కార్యక్రమాలు భగవద్గీత శ్లోకాలు పఠనం శ్రీకృష్ణ భగవానుని మీద సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింపబడతాయి అన్నారు. ఊరేగింపు కార్యక్రమానికి శ్రీకృష్ణ భగవానుని భక్తులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ప్రబోధా సేవ సమితి హిందు జ్ఞాన వేదిక వారు తెలియజేశారు.





# వెలమ సంక్షేమ మండలి గణేశ నవరాత్రి ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణ

## పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** పద్మనాయక కళ్యాణ మంటపం లో పద్మనాయక వెలమ సంక్షేమ మండలి జగిత్యాల వారి ఆధ్వర్యంలో వెలమ గణేష్ ఉత్సవ కమిటీ వారి నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు,మాజీ అధ్యక్షులు పురుషోత్తం రావు, ముప్పాళ్ళ రాంచందర్ రావు, మాజీ ఏఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, ఆర్టీఏ మెంబర్ సుధాకర్ రావు, పాక్స్ ఛైర్మన్ సాగర్ రావు,అల్లాల ఆనంద్ రావు, బోయిన్పల్లి హరి ప్రియ,సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుండి మట్టి గణపతి ఏర్పాటు ఆదర్శనీయమన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు మనమే కాపాడాలి. భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ప్రపంచం చూపు భారత సంస్కృతి సంప్రదాయాల వైపు ఉంది. ఎన్ని విభిన్న కుల మతాలు ఉన్నా ఐకమత్యంతో ఉండడం మన సంస్కృతిలో భాగం అని అన్నారు. అన్నివర్గాలను కలుపుకుపోయే స్వభావం వెలమ కులస్తులది అని అందరికి ఆదర్శంగా ఉండి, సామాజిక సేవ, సహాయంలో ముందు ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా చదువులో ప్రతిభ కనబరిచిన ఇతర కులస్తుల విద్యార్థులకు కూడా ఉపకార వేతనాలు అందించడం అభినందనీయం అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.



# శ్రీ సత్యసాయి నిత్యాన్న ప్రసాద సేవకు

## నూతన ఆసుపత్రిలో షెడ్ నిర్మాణం పూర్తి చేయుటకై ఎమ్మెల్యే కు వినతి



**జగిత్యాల ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల మరియు శ్రీ సత్యసాయి నిత్యాన్నదాన సేవా ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి, పాత బస్టాండ్, జగిత్యాల యందు శ్రీ సత్యసాయి నిత్యాన్న ప్రసాద సేవ (పేషెంట్స్ సహాయకులకు ప్రతిరోజు ఉచిత భోజన సదుపాయము, అనే సేవా కార్యక్రమాన్ని 2016 ఆగష్టు లో ప్రారంభించుకొని అందరి సహకారంతో ఇప్పటి వరకు అనగా 8 సంవత్సరాలు కొనసాగిస్తూ వస్తున్నాము. సోమవారం శ్రీ సత్యసాయి సంస్థ సభ్యులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కలిసి ఎమ్మెల్యే వినతి పత్రాన్ని సమర్పించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఓల్డ్ హాస్పిటల్ లో ఖాళీ స్థలం లేని కారణంగా ఇప్పుడు నూతనంగా నిర్మించిన మాతాశిశు ఆసుపత్రి యందు షెడ్ నిర్మాణానికి 5 లక్షలు కేటాయించి దాదాపు సగం వరకు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఎంతో మంది బీద ప్రజల కడుపులు నింపే ఇంత మంచి ప్రాజెక్ట్ కి తప్పక సహకరిస్తానని, షెడ్ పూర్తి కావడానికి కావలిసిన ఆర్థిక సహకారాన్ని తప్పకుండా త్వరలోనే అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ సభ్యులు కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, కోటగిరి మహేందర్, అర్వపేల్లి ఆనంద్, వూటూరి భాస్కర్, గుండ రాజశేఖర్, తాటిపర్తి దశరథ రెడ్డి, వంగల లక్ష్మీనారాయణ పాల్గొనడం జరిగింది.

# ఆర్టీసీ ప్రయాణ అవస్థలు అంతింత కాదయా!



**జగిత్యాల ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన ధరిమిల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం అవస్థలు అంతా ఇంతా కాదు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. బస్సు సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కుతుండడంతో పుట్ బోర్డ్ పైన నిలబడి వెల్లుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .జగిత్యాల బస్టాండ్ లో జగిత్యాల నుండి కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ కు వెళ్లే బస్సులల్లో సీటు కోసం అవస్థలు పడుతున్నామని అందుకే సీటు కోసం బ్యాగ్ లు, టవల్, కర్చీఫ్ లు బస్సులో వేస్తున్నామని తెలిపారు. సీటు దొరకని వారు పుట్ బోర్డ్ పై నిలబడి వెళుతున్నారు. ఇప్పటికైనా అదనపు బస్సులు వేసి ప్రయాణికులకు సహకరించాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు. అసలే పెళ్లిళ్ళ సీజను దీనికి తోడు మూడు రోజులు వరుసగా సెలవులు రావడంతో ప్రయాణికుల సంఖ్య పెరిగింది. ఆర్టీసీ బస్సులు ప్రయాణం చేయాలంటేనే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అయినా తప్పదు కనుక సీట్లు లేకున్నా ఓవర్ లోడ్ ఉన్నప్పటికీ ఆర్టీసీ ప్రయాణానికే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. ఓవర్ లోడ్ తో వెళితే జరిగిన ప్రమాదాలను ఇటీవల మనం సాక్ష్యాలుగా చూసాము. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

# కోరుట్ల పట్టణంలో రెస్టారెంట్లను తనిఖీ చేసిన అధికారులు



**కోరుట్ల ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి గార్ల ఆదేశాల మేరకు మరియు పట్టణ ప్రజల ఫిర్యాదుల మేరకు కోరుట్ల పట్టణంలో పలు రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు మరియు కుళ్ళిపోయిన ఆహార పదార్థాలను స్వాధీన పరుచుకొని అట్టి కుళ్ళిన ఆహార పదార్థాలను డంపింగ్ యార్డ్ లో గుంత తీసి పూడ్చడం జరిగినది. మరియు పరిశుభ్రత పాటించని యజమానులకు 32 వేల రూపాయలు జరిమానాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ పట్టణంలో రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు ప్రస్తుత వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలని మరియు నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలియజేయడం జరిగింది. లేనిపక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడంతో పాటు భారీ మొత్తంలో జరిమానాలు విధించడంతోపాటు, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఈ తనిఖీలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మరియు మున్సిపల్ సిబ్బంది జగ్గల్ల రమేష్ సానిటర్ జవాన్ లు చిట్యాల గంగరాజం, చిట్యాల రమేష్ , చిట్యాల రాజ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# రవీంద్ర ప్లే స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**జగిత్యాల ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** జిల్లా కేంద్రంలోని రవీంద్ర ప్లే స్కూల్ లో చిన్నారి విద్యార్థిని విద్యార్థులచే ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు చేసిన గోపిక కృష్ణుని వేషధారణలు ఆకట్టుకున్నాయి. గోపికలు వెన్న చిలకడం చిన్ని కృష్ణులకు వెన్నెముద్దలు తినిపించడం మరియు కృష్ణయ్యలు ఉట్టి కొట్టే సన్నివేశాలు చూపరులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఉట్టి కొట్టిన చిన్నారులను పాఠశాల నిర్వహకులు కె. సుమన్ రావు గారు బహుమతులు అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పోషకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, కిషన్, మౌనిక రావు, రాజు లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎంపీ డా. కడియం కావ్య



**వేలేరు ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన ఎలబోయిన సంపత్ రాజుకు వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంనందు ఎమ్మెల్యే ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద పీచర గ్రామానికి చెందిన ఎలబోయిన సంపత్ రాజు కి (24000) ఇరవై నాలుగు వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సద్దాం హుస్సేన్ సమక్షంలో ఎంపీ కడియం కావ్య అందించారు. ఈ కార్యక్రమంలో మోయిన్, సంపత్ మొహమ్మద్ పాషా సలీం మాలిక్ పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడు వేషధారణ ప్రథమ బహుమతి విగ్నేష్ పటేల్

**జనగామ ఆగష్టు 26 (ప్రజామంటలు) :** జనగామ జిల్లా హిందూ దేవాలయల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గీతానగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, రాధా, గోపికల వేషధారణలో అలరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలతో తో జనగామ జిల్లా కేంద్రంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చిన్నారులు చిన్ని కృష్ణుడి, గోపికల వేషాదారణలో పలువురుని ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణుడు వేషధారణ ప్రథమ బహుమతి నీ ఆర్యభట్ట పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న విద్యార్థి విగ్నేష్ పటేల్ కి, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ రెడ్డి ప్రథమ బహుమతి అందజేశారు.



# సంస్కృతి సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ



**కోరుట్ల ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** కోరుట్ల పట్టణంలోని అతి ప్రాచీన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో గత 6 సంవత్సరాలుగా ప్రతి కార్యక్రమం సంస్కృతి సేవా సమితి సభ్యుల సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుంది. సోమవారం సంస్కృతి సేవా సమితి వెల్ఫేర్ సొసైటీని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి అనుబంధంగా ఉంటే బాగుంటుందని ఈరోజు శ్రీ వేణుగోపాల స్వామి ఆశీస్సులతో సాంస్కృతి సేవా సమితి వెల్ఫేర్ సొసైటీని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి అనుబంధంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సేనాపతి ఆచార్య ప్రవీణ్ కుమార్ మరియు స%శ్రీ%స్కృతి సేవా సమితి అధ్యక్షులు విశ్వ సాయి తేజ, జీకురి నరేందర్, శ్రీపతి రోహిత్, చాడ శివ వర్ధన్, సేనాపతి కృష్ణచంద్ర, కోటగిరి నాగసాయి, సుమంత్, శ్రీపతి హర్షిత్, కొక్కొండ మణిరాజ్ పాల్గొన్నారు.

# అనాథలు, నిరాశ్రయులకు 259వ అన్నదాన కార్యక్రమం



**పద్మారావు నగర్ ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** ఆకలితో అలమటిస్తూ అనాథలు, నిరాశ్రయులు ఎందరో రాష్ట్ర రాజధాని మహానగరం భాగ్యనగరం రోడ్ల పక్కన ఫుట్ పాత్ల మీద జీవనం సాగిస్తున్నారు.ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులు, అనాథలు, అభాగ్యులను గుర్తించి వారికీ ఆహారం అందించాము.క్రమం తప్పకుండా నిర్విరామంగా కొనసాగిస్తున్న అన్నదాన కార్యక్రమాలు నేటితో 259 వ అన్నదాన కార్యక్రమానికి చేరుకుంది.అనాథలను, నిరాశ్రయులను గుర్తించి వారికి ఆశ్రయం కలిపించి, ఆహారం, వైద్యం, బట్టలు అందించింది వారి జీవితం వాళ్ళు బ్రతికేలా ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి చిన్నతరహా కుటీరపరిశ్రమలు నెలకొల్పి స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని.సేవాసభ్యులు అఖిల్, హరీష్, సాయిరాం, సాయితేజ, ఆర్.లోకేష్ మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసిన ఎస్.కె.ఎన్.ఆర్. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



**జగిత్యాల ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** ఎస్.కె.ఎన్.ఆర్. మైదానంలో ట్రాక్ కు మరమ్మత్తులు చేయాలని, హైమాస్ లైట్ చెడిపోవడం వల్ల రాత్రి వేళలో మహిళా వాకర్స్ కు ఇబ్బందిగా మారిందని సమస్యలను పరిష్కరించాలని ఎస్.కె.ఎన్.ఆర్. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎర్ర నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పరందాములు, క్యాషియర్ అంబారీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉత్తమ సేఫ్టీ డ్రైవర్ ఇన్స్పెక్టర్ అవార్డు అందుకున్న మడిగల రవికుమార్




**సికింద్రాబాద్ ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉత్తమ డ్రైవర్ ఇన్స్పెక్టర్ అవార్డును తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపో డ్రైవర్ ఇన్స్పెక్టర్ మాడిగెల రవికుమార్ కు హైదరాబాదులో అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీలో ప్రతి సంవత్సరం ఏలాంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లకు సూచనలు చేస్తూ, ప్రమాదాలను నివారించేందుకు ఇన్స్పెక్టర్లు డ్రైవర్లకు సూచనలు ఇస్తుంటారు. ఏలాంటి ప్రమాదం జరగకుండా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇన్స్పెక్టర్లకు ఇచ్చే ప్రగతి చక్ర అవార్డును ఈసారి నాగర్ కర్నూల్ డిపోకు చెందిన ఇన్స్పెక్టర్ రవికుమార్ తో పాటు మరో ఇద్దరికి ఈ అవార్డును అందజేస్తామని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎం.డి. సజ్జనార్ తెలిపారు.

## వైసీపీకి గుడ్ బై చెప్పిన ఏలూరు నగర మేయర్ నూర్జహాన్...నేడు టీడీపీలోకి!



**ఏలూరు (ప్రజా మంటలు) :** ఇటీవల అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో దారుణ ఫలితాలు చవిచూసిన వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఏలూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్ వైసీపీకి రాజీనామా చేశారు. ఆమె రేపు తన భర్త పెదబాబుతో కలిసి టీడీపీలో చేరనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో నూర్జహాన్ దంపతులు పసుపు కండువా కప్పుకోనున్నారు. వారితో పాటు ఏలూరులోని పలువురు కార్పొరేటర్లు కూడా టీడీపీలో చేరనున్నారు. దాంతో ఏలూరు నగరపాలక సంస్థ టీడీపీ వశం అయ్యే అవకాశాలున్నాయి.

## మంకీపాక్స్‌కు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు



**విజయవాడ (ప్రజా మంటలు) :** దేశంలో మంకీపాక్స్ కేసులు పెరుగుతున్నాయి.. దీంతో విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో మంకీపాక్స్‌కు ప్రత్యేక వార్డును వైద్య అధికారులు ఏర్పాటు చేశారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కేసులు వస్తే సంసిద్ధంగా ఉండేలా ఆరు పడకలతో ప్రత్యేక వార్డును అధికారులు ఏర్పాటు చేశారు. సూపర్ స్పెషాలిటీ బ్లాక్ లో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అన్ని రకాల ఇంజెక్షన్లు సిద్ధం చేసిన వైద్య అధికారులు.. మంకీపాక్స్ కు సపోర్టు ట్రీట్మెంట్ మాత్రమే ఉందంటున్న వైద్యులు.. ప్రత్యేక మందు అనేది మంకీపాక్స్ కు లేదని వెల్లడించారు.అయితే, ఒకరి నుంచి ఒకరికి మంకీపాక్స్ పాకే అవకాశం ఉంది అని వైద్యులు తెలిపారు. ఐసోలేషన్ వార్డు ఉండటంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇక, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌లో వార్డును ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేష్ తెలిపారు. వదంతులను ప్రజలు నమ్మవద్దని, ఒకవేళ ఆ వ్యాధి వ్యాప్తి చెందితే తగిన చర్యలు తీసుకునేందుకు అన్ని విధాలుగా తాము సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

## శ్రీశైలం దేవస్థానంలో కృష్ణాష్టమి ఘనంగా గోపూజ నిర్వహణ



**శ్రీశైలం,ఆగస్ట్26 (ప్రజా మంటలు) :** కృష్ణాష్టమి సందర్భంగా శ్రీశైలం దేవస్థానంలో ఉదయం గోవుపూజ ఘనంగా నిర్వహించారు. క్షేత్రంలో నిత్యం ప్రాతఃకాలంలో నిత్యసేవగా గోపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుండగా జన్మాష్టమి సందర్భంగా నిత్యసేవతో పాటు విశేషం జరిపించారు. మొదట ఆలయప్రాంగణంలో ఉన్న గోకులంలో ఆవుదూడలకు పూజాధికాలు నిర్వహించారు. అంతకు ముందు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకులు, వేదపండితులు పూజా సంకల్పం పఠించారు. ఆ తర్వాత కార్యక్రమంగా నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూ జరిపించారు. శ్రీసూక్తంతోనూ, గో అష్టోత్తరమంత్రంతోనూ గోవులకు షోడశ ఉపచారాలతో పూజాధికాలు జరిపించారు. చివరగా గోవులకు నివేదన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. దేవస్థాన గో సంరక్షణశాలలో కూడా శ్రీకృష్ణుడి, గోవులకు పూజలు చేశారు.వేద సంస్కృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉందని.. వేదాలు, ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు అన్నీ గోపూజ ఫలితాన్ని విశేషంగా పేర్కొంటున్నాయని ఆలయ పండితులు తెలిపారు. గోవు సకల దేవతలకు ఆవాస స్థానమని.. దాన్ని పూజించడం ద్వారా దేవతలందరినీ పూజించిన ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయని చెప్పారు. జగన్మాత లలితాపరమేశ్వరి గోవురూపంలో భూమిపై సంచరిస్తుందని చెప్పబడిందన్నారు. తాను చేసిన ప్రతిపనిలో వైశిష్ట్యాన్ని బోధించిన శ్రీకృష్ణపరమాత్ముడు ఆవుల మంద అధికంగా ఉన్న కారణంగా గోకులంగా పేరొందిన రేపల్లెలో పెరిగి గోవులను కాసి, గోపాలునిగా పేరుగాంచి.. గోవు అనంత మహిమను లోకానికి తెలియజేశాడని.. ఈ కారణంగానే గోకులాష్టమి రోజున గోవును పూజించడం సంప్రదాయంగా మారిందన్నారు. కార్యక్రమంలో ఈవో డీ పెద్దిరాజు, ఏఈవో ఐఎన్‌వీ మోహన్, పర్యవేక్షకురాలు స్వర్ణలత, అర్చకులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు మాజీమంత్రి కాకాణి విమర్శలు



**నెల్లూరు,ఆగస్ట్26 (ప్రజా మంటలు) :** సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమిరెడ్డి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయడం సోమిరెడ్డికి అలవాటు అని విమర్శించారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు కోసం సోమిరెడ్డి రూ.3 లక్షలు డిమాండ్ చేశారని బీజేపీ నేత పెంచలయ్య ఆరోపించారని తెలిపారు. తన వద్ద అంత డబ్బులు లేవని చెప్పినా.. సోమిరెడ్డి కనికరించడం లేదని అన్నారు. పైగా పెంచలయ్యతో తాము ఆరోపణలు చేయించామని అంటున్నారని మండిపడ్డారు. తనకు, పెంచలయ్యకు సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వమే ఉందని.. తమ ఫోన్లపై వాళ్లు నిఘా పెట్టారని మాజీ మంత్రి కాకాణి తెలిపారు. తాను పెంచలయ్యతో మాట్లాడానేమో చూసుకోండని సూచించారు. తాను నిజాయితీపరుడిని అని సోమిరెడ్డి నిరూపించుకోవాలని అన్నారు. పెంచలయ్య ఆరోపణలపై వెంకటాచలం పీఎస్‌లో కేసు నమోదు చేశారని.. అతని వీడియోను ఫార్వర్డ్ చేసినందుకు తనను ౦2గా చేర్చారని అసహనం వ్యక్తం చేశారు. సోమిరెడ్డి అవినీతికి పాల్పడినా మాట్లాడకూడదా? ఆయనపై ఇతరులు చేసిన ఆరోపణల వీడియోలు ఫార్వర్డ్ చేయడం కూడా తప్పేనా అని మండిపడ్డారు. పోలీసుల కేసులకు భయపడమని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు బెదిరించడం, అధికారంలో లేనప్పుడు బ్లాక్‌మెయిల్ చేయడం సోమిరెడ్డి నైజమని విమర్శించారు. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు, అంగన్వాడీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు డబ్బులు తీసుకున్నారని.. ఇప్పుడు ఉద్యోగుల బదిలీలకు కూడా డబ్బులు తీసుకుంటున్నారని మండిపడ్డారు.

## తనిఖీల్లో భారీగా గంజాయి స్వాధీనం ఎస్పీ దీపిక వెల్లడి



**అనకాపల్లి,ఆగస్ట్26 (ప్రజా మంటలు) :** గంజాయి సాగు, అక్రమరవాణాను అడ్డుకునేందుకు ఏపీ పోలీసులు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా రహదారులపై వాహనాలను తనిఖీ చేస్తు గంజాయిని స్వాధీనం చేసుకుంటున్నారు. సోమవారం ఉదయం ఒడిశా నుంచి అనకాపల్లి జిల్లా గుండా లారీలో తరలిస్తున్న 912 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఎస్పీ దీపిక వెల్లడించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి విచారణ జరుపుతున్నామని, మరో 5గురిని పట్టుకోవాల్సి ఉందని వివరించారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 45 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా విజయవాడలో 200 కిలోల గంజాయిని పట్టుకున్నామని డీసీపీ హరికృష్ణ వివరించారు. గంజాయ అమ్ముతున్న 120 మందిని అదుపులోకి తీసుకుని వారిపై 35 కేసులు నమోదు చేశామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో నిఘా పెడుతున్నామని అన్నారు. పట్టుబడిన వారిపై గతంలో కేసులు కూడా ఉన్నాయని తెలిపారు. విజయవాడలో మత్తుపదార్థాలు సేవించే 150 ప్రాంతాలను గుర్తించామని , మైనర్లు సైతం గంజాయికి బానిసై విక్రయాల వైపు వెళ్తున్నారని అన్నారు.

## ప్రజలు మెచ్చే నాయకుడిగా పనిచేసి చూపిస్తా..



**అమరావతి (ప్రజా మంటలు) :** రాష్ట్రంలో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఉన్నాయని.. రూ.13 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని తెలిపారు. ఏ మంత్రి, ఏ శాఖను రివ్యూ చేసినా.. ఎక్కడా అప్పులు తప్ప ఆదాయం కనిపించడం లేదని తెలిపారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. ఒకొక్క హామీని నెరవేరుస్తామని చెప్పారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా పెంచిన పింఛన్లు అందించామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ఐదేళ్లలో పేద వారికి అన్నం పెట్టడానికి కుడా ఇష్టం లేకుండా అన్న క్యాంటీన్లు తీసివేశారని వ్యాఖ్యానించారు. గతంలో కట్టిన భవనాల్లో సాంఘీక కార్యక్రమాలు చేపట్టారని.. రాష్ట్రంలో మరో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభానికి అంచనా వేశామని పేర్కొన్నారు.తాము ప్రతిపక్షంలో ఉన్న సమయంలో శ్రేయోభిలాషులు, ఎన్ఆర్ఐ సోదరులు ఇచ్చిన డబ్బులతో అన్న క్యాంటీన్ నడిపామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకుంటున్నానని పేర్కొన్నారు. ఛాలెంజింగ్ గా ఉన్న కార్యక్రమాలు చిత్తశుద్ధితో నిర్వహిస్తానని.. ప్రజలు మెచ్చే నాయకుడిగా పనిచేసి చూపిస్తానని మంత్రి చెప్పారు. ఇదిలా ఉంటే.. అధికారులు బదిలీలు పారదర్శకంగా జరుగుతాయన్నారు. అటెండర్ నుండి ఉన్నతాధికారి వరకు బదిలీలు కోసం ఒక్క పైసా ఇచ్చినా తీసుకునే చర్యలు తీసుకుంటామని అన్నారు. బదిలీల కోసం పైరవీలను ప్రోత్సహించవద్దని తెలిపారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు గౌరవాన్ని పెంచే విధంగా తాను పని చేస్తానని చెప్పారు. మరోవైపు.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంశంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## శాతవాహన స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**జగిత్యాల ఆగస్ట్ 26 (ప్రజామంటలు) :** జిల్లా కేంద్రంలోని శాతవాహన స్కూల్, వాణీ నగర్ లో చిన్నారి విద్యార్థిని విద్యార్థులచే ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు గోపికలుగా, కృష్ణులుగా వేసిన వేషధారణలు ఆకట్టుకున్నాయి. కృష్ణయ్యలు ఉట్టి కొట్టేన సన్నివేశాలను చూసి విద్యార్థులు, పోషకులు, ఆనందించారు. ఉట్టి కొట్టిన చిన్నారి కృష్ణులను పాఠశాల నిర్వహకులు వనమాల గంగాధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోషకులు, డైరెక్టర్ రజని ఉపాధ్యాయినీలు లక్ష్మీప్రసన్న, లిఖిత, తరుణి, లహరి, మాధవి, ప్రణిత, ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.















# వినేష్ ఫొగట్‌కు బంగారు పతకం



పారిస్ ఒలింపిక్స్ 2024లో అనర్హత వేటుకు గురైన భారత మహిళా రెజ్లర్ వినేష్ ఫొగట్‌కు ఎట్టకేలకు భారీ ఊరట లభించింది. ఆమెకు బంగారు పతకం లభించింది. ఆమె పుట్టినరోజును పురస్కరించుకుని హర్యానాలోని సర్వ్ ఖాప్ పంచాయత్ గోల్డ్ మెడల్‌ను ప్రదానం చేసింది. ఇటీవలే ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 50 కేజీల రెజ్లింగ్ విభాగంలో వినేష్ ఫొగట్ ఫైనల్స్ వరకు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. తుదిపోరులో అమెరికాకు చెందిన రెజ్లర్ సారా హిండెబ్రాండ్‌ను ఢీ కొట్టాల్సి ఉండగా.. బౌట్ ఆరంభానికి కొన్ని గంటల ముందు డిస్ క్వాలిఫై అయ్యారు. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఫొగట్ అనర్హత వేటుకు గురయ్యారు. ఫలితంగా ఒక్క పతకం కూడా



దక్కించుకోలేకపోయారు. నిజానికి ఫైనల్స్‌లో ఓడిపోయినా కూడా రజత పతకం ఖాయం అయ్యేదే. శరీర అదిక బరువు కారణంగా ఒలింపిక్స్ గేమ్స్ నుంచే వైదొలగాల్సిన దుస్థితిని ఎదుర్కొన్నారామె. ఇప్పుడు ఖాళీ చేతులతో స్వదేశానికి రావాల్సి వచ్చింది. తనపై పడిన అనర్హత వేటుపై వినేష్ ఫొగట్ న్యాయపోరాటం చేశారు. ఆమె తరఫున భారత ఒలింపిక్స్ అసోసియేషన్ అడ్‌హక్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్‌ను ఆశ్రయించింది. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్, అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ విధి విధానాలు, నిబంధనలను పరిశీలించిన కోర్టు అనర్హత నిర్ణయాన్ని సమర్థించింది. దీనితో కోర్టులో కూడా ఆమెకు ఊరట లభించలేదు. ఈ పరిస్థితుల్లో భారత్‌కు తిరిగి వచ్చిన వినేష్ ఫొగట్‌కు హర్యానా ఖాప్ పంచాయత్ బంగారు పతకంతో గౌరవించింది. 30వ పుట్టినరోజు నాడు ఆమెకు ఈ మెడల్‌ను అందజేసింది. ఖాప్ పంచాయత్ తన సొంత నిధులతో దీన్ని తయారు చేయించింది. ఈ పతకంపై ఒలింపిక్స్ సింబల్, 2024 అనే అక్షరాలను ముద్రించింది. దీనిపై వినేష్ ఫొగట్ స్పందించారు. తన సొంత ఊరిలో, సొంత మనుషుల మధ్య పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఆనందాన్ని ఇస్తోందని అన్నారు. అంతకుమించి హర్యానా ఖాప్ పంచాయత్ తనకు బంగారు పతకాన్ని బహూకరించడం చిరస్మరణీయంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు.

# రోహిత్ పై వీడని సస్పెన్స్ ..



ఐపీఎల్ 2025 సీజన్ కు ముందు మెగా వేలం కోసం ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. డిసెంబర్ చివర్లో ఆటగాళ్ళ వేలం జరగనుండగా%ొ% వచ్చే వారంలో బీసీసీఐ రిటెన్షన్ కు సంబంధించి నిబంధనలు ఖరారు చేసే అవకాశముంది. అయితే ఇప్పటికే పలు ఫ్రాంచైజీలు తమ రిటైన్షన్ జాబితాపై తర్జనభర్జన పడుతున్నాయి. దీనిలో భాగంగా ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకునే ప్లేయర్స్ పైనే అందరి దృష్టి ఉంది. తమ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను ముంబై రిటైన్ చేసుకుంటుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. హార్థిక్ పాండ్యాకు పగ్గాలు అప్పగించిన తర్వాత హిట్ మ్యాన్ ముంబై జట్టులో అంత సౌకర్యంగా లేడని వార్తలు వస్తున్నాయి. రోహిత్ ను రిటైన్ చేసుకోవడంపై ముంబై కూడా ఇంకా నిర్ణయానికి రాలేదని సమాచారం. కాగా ముంబై రిటైన్ చేసుకునే ఆటగాళ్ళ జాబితాను చూస్తే కెప్టెన్ హార్థిక్ పాండ్యాను కొనసాగించడం ఖాయమని చెప్పొచ్చు. గత సీజన్ లో జట్టును సమర్థవంతంగా నడిపించలేకపోయినప్పటికీ పాండ్యాపై ముంబైకి నమ్మకం తగ్గలేదని తెలుస్తోంది. అలాగే స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ ను కూడా రిటైన్ చేసుకునే అవకాశముంది. సూర్యకుమార్ కు జట్టు పగ్గాలు అప్పగిస్తారన్న వార్తలు వస్తుండగా.. కోల్ కతా ఫ్రాంచైజీ ట్రేడింగ్ కోసం అతన్ని సంప్రదించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ముంబై అతన్ని వదులుకునే అవకాశాలు లేనట్టే. ఇక హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మను కూడా ముంబై రిటైన్ చేసుకోవడం ఖాయం. తిలక్ వర్మ గత సీజన్ లో 400కు పైగా పరుగులు చేసి ముంబై విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. ఇక స్టార్ పేసర్ జస్ప్రీత్ బూమ్రాను కూడా ముంబై వదులుకునే అవకాశాలు కనిపించడం లేదు.

# హిస్టరీ క్రియేట్ చేసిన బంగ్లాదేశ్ పాకిస్థాన్ జట్టును ఓడించి బంగ్లా



సొంతగడ్డపై పాకిస్థాన్ క్రికెట్ జట్టును ఓడించి బంగ్లాదేశ్ హిస్టరీ క్రియేట్ చేసింది. టెస్టుల్లో ఫస్ట్ టైం పాకిస్థాన్ జట్టుపై విజయాన్ని నమోదు చేసింది. అంతేకాదు పాకిస్థాన్ జట్టును తమ సొంత దేశంలో 10 వికెట్ల తేడాతో ఓడించిన టీమ్‌గా బంగ్లాదేశ్ రికార్డుకెక్కింది. పాకిస్థాన్ జట్టులతో ఇప్పటివరకు బంగ్లాదేశ్ 14 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా 12 మ్యాచ్‌ల్లో ఓడింది. ఇందులో 6 ఇన్నింగ్స్ తేడాతో పరాజయం పాలైంది. ఒక మ్యాచ్ డ్రా అయింది. తాజాగా రావల్పిండిలో పాకిస్థాన్‌పై దక్కిన విజయం టెస్టుల్లో బంగ్లాదేశ్‌కు ఇది అతిపెద్ద గెలుపు. 2022లో మౌంట్ మౌంగనుయ్‌లో న్యూజిలాండ్‌పై 8 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ విజయం సాధించింది. ఓవరాల్‌గా ఛేజింగ్‌లో ఆరో విజయం. టెస్టుల్లో బంగ్లాదేశ్ ఛేదించిన అతిస్వల్ప లక్ష్యం (30 పరుగులు) కూడా ఇదే. మొదటి ఇన్నింగ్స్‌లో చేసిన 565 పరుగులు.. టెస్టుల్లో బంగ్లాదేశ్‌కు మూడో అతిపెద్ద స్కోరు. ఇక విన్నింగ్ టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌కు హయ్యస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్ స్కోరు కావడం విశేషం. ప్రత్యర్థి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాక బంగ్లాదేశ్ టెస్టులో విజయం సాధించడం ఇదే తొలిసారి. ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాక ఓడిపోవడం పాకిస్థాన్‌కు ఇది నాలుగోసారి కావడం గమనార్హం. పాకిస్థాన్ చివరిసారిగా 2016లో ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్‌తో జరిగిన టెస్టులో ఓటమి చవిచూసింది. ఆ మ్యాచ్‌లో 443/9 స్కోరు వద్ద పాకిస్థాన్ తన తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. బంగ్లాదేశ్ ఇప్పటివరకు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, పాకిస్థాన్, జింబాబ్వే, ఐర్లాండ్, వెస్టిండీస్, శ్రీలంక, అఫ్గానిస్తాన్ జట్లపై విజయాలు నమోదు చేసింది. అత్యధికంగా జింబాబ్వేను 8 సార్లు ఓడించింది. వెస్టిండీస్‌పై 4 పర్యాయాలు, న్యూజిలాండ్‌పై రెండుసార్లు గెలిచింది. మిగతా టీములపై ఒక్కోసారి విజయం సాధించింది. సౌతాఫ్రికా, ఇండియాపై మాత్రం బంగ్లాదేశ్ ఇంకా విజయాలు సాధించలేదు. బంగ్లాదేశ్ ఇదే జోరు కొనసాగిస్తే ఈ టీముల మీద కూడా గెలుస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.


# చెత్తగా ఓడినా డ్రెస్సింగ్ రూమ్‌లో నవ్వుకుంటున్నారు.. పాక్ క్రికెటర్లపై మాజీలు ఫైర్!



బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో పాకిస్తాన్ ఓడిపోయిన విషయం తెలిసిందే. అతి విశ్వాసంతో తొలి ఇన్నింగ్స్‌ను 448/6 వద్ద డిక్లేర్ చేసిన పాక్.. అందుకు భారీ మూల్యమే చెల్లించుకుంది. పాక్ ఓటమిపై ఆ దేశ మాజీ క్రికెటర్లు మండిపడుతున్నారు. మాజీ క్రికెటర్ కమ్రన్ అక్మల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ ఆటగాళ్ల కంటే క్లబ్ క్రికెటర్లే మెరుగ్గా ఆడతారని ఎద్దేవా చేశారు. చెత్తగా ఓడి కూడా డ్రెస్సింగ్ రూమ్‌లో నవ్వుతూ ఎలా ఉండగలిగారో తనకు అర్థం కావడం లేదన్నారు. పాక్ క్రికెట్ పూర్తిగా అపహాస్యమైందని అక్మల్ పేర్కొన్నారు. కమ్రన్ అక్మల్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ%ొ% 'మహ్మద్ రిజ్వాన్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా హాఫ్ సెంచరీ చేశాడు. రిజ్వాన్ పరుగులు చేయకుంటే.. పాక్ ఇన్నింగ్స్ తేడాతో ఓటమిని మూటగట్టుకునేది. గత ఐదేళ్లుగా పాక్ టీమ్ ఏమీ నేర్చుకోలేదు. పసికూన జింబాబ్వేపై కూడా ఓడిపోయారు. గత ఆసియా కప్, వన్డే ప్రపంచకప్‌లో కూడా చెత్తగా ఆడారు. 2024 టీ20 ప్రపంచకప్‌లోనూ అదే పరిస్థితి. పాకిస్తాన్ క్రికెట్ పూర్తిగా అపహాస్యమైంది' అని మండిపడ్డారు.'బంగ్లాదేశ్‌లో అల్లర్లు జరుగుతున్నాయి. ఆ జట్టు ఆటగాళ్లు చాలా కఠిన పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కూడా బంగ్లా బ్యాటర్లు చూపిన తెగువ అద్భుతం. మంచి టెస్టు విజయం ఖాతాలో వేసుకున్నారు. పాక్ క్రికెట్ పతనాన్ని బాహ్య ప్రపంచానికి చెప్పారు. మా బ్యాటర్లు క్లబ్ క్రికెట్‌లో ఆడినట్లు ఆడారు. కాదు కాదు.. క్లబ్ క్రికెటర్లే మెరుగ్గా ఆడతారు. గెలుద్దామనే ఆలోచన మా జట్టులో లేకుండా పోయింది. చెత్తగా ఓడినా డ్రెస్సింగ్ రూమ్‌లో నవ్వుతూ ఎలా ఉన్నారో అర్థం కావడం లేదు. మమ్మల్ని ఎవరూ అడగరని వారికీ తెలుసు. విజయం సాధించిన బంగ్లాకు నా అభినందనలు' అని అక్మల్ చెప్పారు.


# అక్షరాలా 1400 కోట్ల రూపాయిలు..హీరోలకు కూడా సాధ్యం అవ్వని రికార్డుని నెలకొల్పిన తమన్నా!

ఒక హీరోయిన్ దశాబ్దకాలం వరకు ఇప్పుడు ఉన్న పోటీ వాతావరణంలో కొనసాగడం అనేది సాధారణమైన విషయం కాదు. ఒకటి రెండు ఫ్లాప్స్ పడగానే దర్శక నిర్మాతలు అప్పటి వరకు ఉన్న టాప్ హీరోయిన్స్ ని పక్కన పెట్టి, కొత్త హీరోయిన్స్ కోసం చూస్తున్నారు.కానీ హిట్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా, ఒకప్పుడు ఎలాంటి డిమాండ్ ఉండేదో, ఇప్పటికీ అదే రేంజ్ డిమాండ్ తో కొనసాగుతున్న హీరోయిన్లు చాలా తక్కువమంది మాత్రమే ఉన్నారు. ఆ తక్కువమందిలో ఒకరు తమన్నా. ఈమె తొలుత హిందీ చిత్రంతో వెండితెర అరంగేట్రం చేసింది. ఆ తర్వాత తెలుగు లో మంచు మనోజ్ హీరో గా నటించిన 'శ్రీ' చిత్రం ద్వారా మన ఆడియన్స్ కి పరిచయమైంది కానీ పెద్దగా గుర్తింపు మాత్రం రాలేదు. అలాంటి సమయంలో ఆమెకి తమిళం లో 'కేడి' అనే చిత్రంలో విలన్ రోల్ చేసే అవకాశం దక్కింది. ఇందులో 7/జి బృందావన కాలనీ ఫేమ్ రవికృష్ణ, ఇలియానా హీరోహీరోయిన్లు గా నటించారు. కమర్షియల్ గా పెద్ద సక్సెస్ కాకపోయినప్పటికీ, నెగటివ్ రోల్ చేసిన తమన్నా కి మంచి పేరు వచ్చింది.ఆ తర్వాత ఈమెకి అవకాశాలు క్యూ కట్టాయి, తెలుగులో ఆమె నటించిన 'హ్యాపీ డేస్' చిత్రం మొట్టమొదటి కమర్షియల్ సక్సెస్. ఆ తర్వాత ఆమె వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగిపోయింది. కేవలం అందం, నటనతోనే మాత్రమే కాదు, తమన్నా తన డ్యాన్స్ తో కూడా ప్రేక్షకులను మైమరచిపోయేలా చేయగలదు. అయితే మధ్యలో తమన్నా కి కొన్ని ఫ్లాప్ సినిమాలు రావడం వల్ల ఆమెని ఐరన్ లెగ్ అని పిలిచేవారు. కానీ రీసెంట్ గా తమన్నా చేస్తున్న సినిమాలు, వెబ్ సిరీస్ లు సంచలనంగా మారాయి. గత ఏడాది ఆమె సూపర్ స్టార్ రజినీకాంత్ హీరో గా నటించిన 'జైలర్' చిత్రం లో నటించింది. ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.బాక్స్ ఆఫీస్ వద్ద ఈ సినిమా 650 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో ఆమె ప్రధాన పాత్ర పోషించిన 'ఆర్నామలై 4' కూడా కమర్షియల్ సూపర్ హిట్ గా నిలిచి వంద కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఈ రెండు చిత్రాల తర్వాత రీసెంట్ గా ఆమె 'స్త్రీ2' చిత్రం లో ఒక ఐటెం సాంగ్ చేసింది. ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద ఏ స్థాయి వసూళ్లను సాదిస్తూ ముందుకు పోతుందో మనమంతా చూస్తూనే ఉన్నాం. కేవలం 10 రోజుల్లోనే ఈ చిత్రం 500 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ ని రాబట్టింది. ఇలా కేవలం మూడు సినిమాలకు కలిపే 1400 కోట్ల రూపాయిల వసూళ్లు వచ్చాయి. వీటితో పాటుగా ఆమె నటించిన అడల్ట్ వెబ్ సిరీస్ ఏ స్థాయిలో హిట్ అయ్యాయో మన అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఆమె సంపాతి నంది దర్శకత్వం లో ఓదెల 2 అనే చిత్రం లో నటిస్తుంది.



# విక్రమ్ మ్యాజిక్.. రూ.100కోట్ల వసూళ్ల దిశగా 'తంగలాన్'

చియాన్ విక్రమ్ హీరోగా నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా "తంగలాన్". భారీ స్థాయిలో తెరకెక్కి ఇటీవలే విడుదలైన సినిమా ఘన విజయం సాధించింది.కథ, స్క్రీన్ ప్లే, నటీనటుల పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను మెప్పించాయి. విక్రమ్ కెరీర్ లో తొలిరోజే 26కోట్ల ఓపెనింగ్ డే కలెక్షన్స్ సాధించింది. సెకండ్ వీక్ కూడా మంచి థియేటరికల్ రన్ తో కొనసాగుతోంది.ఇప్పుడీ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.100కోట్ల కలెక్షన్లు సాధించే దిశగా దూసుకుపోతోంది. దీంతో ఏపీ, తెలంగాణల్లో మరో 141 థియేటర్స్ పెంచనున్నారు. మరోవైపు ఆగష్టు 30న నార్త్ లో కూడా సినిమా విడుదల కానుంది. మంచి పిరియాడిక్ ఫిల్మ్ కావడంతో ఉత్తరాది ప్రేక్షకులను కూడా మెప్పిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు.నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించిన సినిమాకు పారంజిత్ దర్శకత్వం వహించారు. 1850 నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో కథ. విక్రమ్ తనదైన సహజ నటనతో ప్రేక్షకులను మెప్పించారు. మాళవిక మోహనన్ హీరోయిన్ గా నటించింది.



# బ్యాండేజ్లతో మంచు లక్ష్మీ.. షాకిస్తున్న ఫోటో.!




అటు తర్వాత నటిగా కూడా మారి సినిమాలు చేస్తుంది. అన్నిటికీ మించి సోషల్ మీడియాలో లక్ష్మీ మంచు పెద్ద స్టార్. ఆమె ఏం మాట్లాడినా సెన్సేషనే, ఏం పోస్ట్ చేసినా సెన్సేషనే..! అందుకే ఆమె ఫాలోయింగ్ కూడా ఆ రేంజ్లో ఉంటుంది.ఇదిలా ఉండగా.. కొద్దిరోజులుగా మంచు లక్ష్మీ గ్లామర్ ఫోటో షూట్లు చేస్తూ వచ్చింది. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా ఇట్టే వైరల్ అయిపోయేవి. అయితే ఇప్పుడు మొహం పై బ్యాండేజ్..లు ఉన్న ఓ ఫోటోని షేర్ చేసి పెద్ద షాకిచ్చింది. విషయం ఏంటంటే.. లక్ష్మీ మంచు మొహం పై బ్యాండేజ్లు ఉన్నాయి. ముఖ్యంగా ఆమె మూతి వాచిపోయినట్టు ఉంది. దీంతో ఆమె ఫాలోవర్స్ షాక్ కి గురయ్యారు.విషయం ఏంటంటే.. ఇటీవల లక్ష్మీ మంచు అమెరికా వెళ్ళిన టైంలో జ్వరంగా అనిపించడంతో ఓ జ్వరం టాబ్లెట్ వేసుకుందట. అది వికటించడంతో ఆమె పెదవులు ఉబ్బిపోయాయి అని తెలుస్తుంది. ఇక కింది పెదవి చర్మం మొత్తం రాష్ వచ్చినట్లు తెలుస్తుంది. సాధారణంగా.. కొన్ని మెడిసిన్స్ అందరికీ పడవు. అలాంటప్పుడు ఇలాంటి వింత అనుభవాలు ఎదురవుతాయి. అది తెలపడం కోసమే ఈ ఫోటోని షేర్ చేసినట్లు లక్ష్మీ మంచు తెలిపింది.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com